
ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక


MAHESH KUMAR KOVURY
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
BESIDE OLD POLICE STATION, CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 247, పేజీలు - 09
శుక్రవారం, డిసెంబర్ 15, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## తెలంగాణ శాసన సభాపతిగా దళిత నేత
# బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్ కుమార్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన్ను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టి పుష్పగుచ్ఛం అందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ శాసనసభాపతిగా ఎన్నికైన తొలి దళిత నేతగా గడ్డం ప్రసాద్ కుమార్ చరిత్ర సృష్టించారు. స్పీకర్ పదవికి ప్రసాద్ కుమార్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడం, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా మజ్లిస్, సీపీఐ ఎమ్మెల్యేలు మద్దతు తెలపడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. అంతకుముందు పలువురు ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం చేయించారు. కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పద్మారావు, పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డి ప్రమాణం చేశారు. సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం స్పీకర్ ఎన్నికను ప్రొటెం స్పీకర్ అధికారికంగా ప్రకటించారు. ఆ తర్వాత స్పీకర్ గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు. శాసన స్పీకర్ బాధ్యతలు చేపట్టిన తొలి దళిత నేతగా గడ్డం ప్రసాద్ కుమార్ చరిత్ర సృష్టించారు. ఆయన ఎంపీటీసీగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి నేడు స్పీకర్ గా ఎన్నికయ్యారు. స్పీకర్ గా ఎన్నికైన అనంతరం ఆయన్ను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పీకర్ స్థానం వద్దకు తీసుకెళ్లి కూర్చోబెట్టారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

### మంచి సంప్రదాయం కొనసాగాలి



స్పీకర్ ఎన్నిక అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. స్పీకర్ ఎన్నిక విషయంలో సానుకూలంగా వ్యవహరించిన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే సంప్రదాయం భవిష్యత్తులోనూ కొనసాగాలని ఆకాంక్షించారు. తనది, స్పీకర్ ది సొంత జిల్లా వికారాబాద్ అని అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చారని, ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రసాద్ సేవలందించారని కొనియాడారు. సభలో చర్చ జరిగి సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. సమాజంలో ఎన్నో రుగ్మతలకు గడ్డం ప్రసాద్ పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. గొప్ప వ్యక్తి సభకు స్పీకర్ అయ్యారని ప్రశంసించారు. అలాగే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ స్పీకర్ ను ఉద్దేశించి ప్రసంగించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందనలు తెలిపారు.

## పార్లమెంట్ చొరబాటుదారులకు
# వారం కస్టడీ
### - ఢిల్లీ పోలీసు విచారణ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్లో చొరబడి కలర్ స్మోక్ విడుదల చేసిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో ఇద్దరు లోక్ సభ లోకి చొరబడి కలర్ స్మోక్ ప్రయోగించగా మరో ఇద్దరు పార్లమెంట్ ప్రాంగణంలోకి చొరబడి నినాదాలతో హల్ చల్ చేశారు. వీరిని వెంటనే అరెస్టు చేసి ఉగ్రవాద నిరోధక చట్టం ఉపా కింద కేసులు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు వారిని కోర్టులో ప్రవేశపెట్టారు. దీంతో కోర్టు వీరికి వారం రోజుల పాటు పోలీసు

6లో ▶

## ఢిల్లీకి చేరిన వైసీపీ, టీడీపీ పంచాయితీ
### - సీన్‌లోకి దిగిన ఈసీ



**అమరావతి / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేడి రాజుకుంది. మరో మూడు నెలల్లో ఎన్నికల జరగవచ్చున్న ప్రచారం మధ్య.. అన్ని పార్టీలూ తమ వ్యూహాలకు పదునుపెడుతున్నాయి. ఇదే సమయంలో పార్టీల మధ్య మరో పంచాయతీ నడుస్తోంది. ఇప్పటివరకూ రాష్ట్రానికే పరిమితమైన

6లో ▶

# టీబీజేపీలో ముసలం
### - తారాస్థాయికి వర్గపోరు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచి భారతీయ జనతా పార్టీలో సందడి లేదు. వర్గ పోరాటం కారణంగానే తీవ్రంగా నష్టపోయిన ఆ పార్టీలో.. ఫలితాల తర్వాత కూడా వర్గపోరు కొనసాగుతోంది. మాజీ అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, ప్రస్తుత అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వర్గాల మధ్య కొన్ని రోజుల క్రితం మొదలైన ముసలం ఇప్పుడు తీవ్ర స్థాయిలో జరుగుతోంది.

**సంజయ్‌ను తప్పించి చతికిల పడి**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు కొంత మంది నేతల ఒత్తిడితో బీజేపీ అధిష్టానం అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తప్పించింది. ఈమేరకు ఒత్తిడి తెచ్చిన నేతలుగా ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, ఎంపీ అర్వింద్ ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఇక కిషన్‌రెడ్డి సారథ్యంలో బీజేపీ అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది. కానీ, పూర్తిగా చతికిలపడింది. బండి సంజయ్‌ను తప్పించేందుకు యత్నించిన నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయారు. బండి సంజయ్ సారథిగా కొనసాగిఉంటే కాంగ్రెస్ స్థానంలో బీజేపీ ఉండేదన్న సరికొత్త వాదనలు ఆయన అనుచరవర్గం తెరపైకి తీసుకొచ్చింది. దీంతో బండి సంజయ్ అనుచరులకు కౌంటర్ ఇస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు ఈటల రాజేందర్ అనుచరులు. తన అనుచరులకు టికెట్లు ఇప్పించుకున్న వారికి బండి సంజయ్ వారిని కూడా గెలిపించుకోలేకపోయారని విమర్శిస్తున్నారు. చివరకు తన పార్లమెంట్ పరిధిలోకూడా ఎమ్మెల్యేలను గెలిపించుకోలేకపోయారని

6లో ▶

## శంషాబాద్ భూములపై
# కీలక తీర్పు
### - 181 ఎకరాలు హెచ్ఎండీఏవే అన్న హైకోర్టు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తప్పుడు భూరికార్డులు సృష్టించి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినవారిపై తీరుపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆక్రమణదారులు వేసి రిట్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఆ భూములు హెచ్ఎండీఏకు చెందుతాయని కీలక తీర్పు ఇచ్చింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండీఏకు ఉన్న 181 ఎకరాల భూముల్లో దాదాపు 50 ఎకరాల భూమిని

6లో ▶

## పెద్దపెద్ద డైలాగులు కొట్టావ్..
# డిపాజిట్లు రాలేదు
### పవన్‌పై జగన్ సెటైర్లు

- శ్రీకాకుళం జిల్లా పలాసలో సీఎం జగన్ పర్యటన
- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- బహిరంగసభలో పవన్,చంద్రబాబుపై జగన్ సెటైర్లు





**శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్)** పేదల బతుకులు మార్చాలనే తపన మీ బిడ్డకు మాత్రమే ఉందంటూ సీఎం జగన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని గురువారం ఆయన ప్రారంభించారు. అలాగే, ఉద్దానంలో రూ.700 కోట్ల వ్యయంతో

6లో ▶

## 151 మందిని
# మార్చినా గెలవలేరు
### - జగన్‌కు చంద్రబాబు సవాల్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మొత్తం 151 మందిని మార్చినా వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ గెలవరని టీడీపీ అధినేత చంద్రబాబు జోస్యం చెప్పారు. మూడు నెలల తర్వాత మంగళగిరిలోని టీడీపీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించారు. సీఎం జగన్ 11 మంది వైసీపీ ఇంచార్జులను మార్చడంపై ఆయన స్పందించారు. తాడేపల్లి ప్యాలెస్‌లో ఓటమి భయం పట్టుకుందని అందుకే 11 మంది ఇంచార్జులను మార్చారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఒక నియోజకవర్గంలో చెల్లని కాసులు మరో చోట చెల్లుతాయా అని ప్రశ్నించారు. ప్రజలను వైసీపీ ఎమ్మెల్యేలు భయభ్రాంతులకు గురి చేశారని

6లో ▶

# ముగిసిన కేబినెట్ భేటీ
### - గవర్నర్ ప్రసంగానికి ఆమోదం
### - క్యాంపు కార్యాలయంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కేబినెట్ భేటీ ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశం గవర్నర్ ప్రసంగానికి ఆమోదం తెలిపింది. శుక్రవారం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

6లో ▶

## మహిళలకు అలెర్ట్.. ఐడీ కార్డు మరిచిపోకండి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లో భాగంగా నేటి నుంచి మహిళలకు జీరో టికెట్లను జారీ చేస్తున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ప్రతి ప్రయాణికురాలు విధిగా జీరో టికెట్‌ను తీసుకుని సంస్థకు సహకరించాలని సజ్జనార్ కోరారు. ఈ మేరకు మహిళలకు జీరో టికెట్ల జారీపై క్షేత్ర స్థాయి అధికారులతో గురువారం సాయంత్రం టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకానికి మహిళల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు సజ్జనార్. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రశాంతంగా

6లో ▶

# తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన రేవంత్ రెడ్డి సర్కారు ఇప్పటివరకు ఉన్న అధికారులకు స్థాన చలనం కల్పిస్తోంది. ఈ క్రమంలోనే ఇన్ని రోజులు సరైన గుర్తింపు లభించిన అధికారులకు కీలక బాధ్యతలు అప్పజెప్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పలువురు ఐపీఎస్‌లకు స్థాన చలనం కల్పించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు పలువురు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రేవంత్ సర్కారు కీలక ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిన విద్యుత్ శాఖలోనూ కీలక మార్పులు చేసింది. ట్రాన్స్‌కో జెన్కో సీఎండీగా ఉన్న ప్రభాకర్ రెడ్డి రాజీనామా చేయటంతో ఆ స్థానంలో య్యద్ అలీ ముర్తుజా రిజ్వీని నిమామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు కేంద్రం సర్వీసుల నుంచి తిరిగి తెలంగాణకు వచ్చిన ఆమ్రపాలి కాటాకు రేవంత్ సర్కార్ కీలక బాధ్యతలు అప్పగించింది. అమ్రాపాలిని హెచ్ఎండీఏ అదనపు కమిషనర్?గా నియమిచింది ప్రభుత్వం. అయితే వరంగల్ జిల్లా తొలి మహిళా కలెక్టర్‌గా సేవలందించిన ఆమ్రపాలి డిప్యూటేషన్ మీద కేంద్రానికి వెళ్లారు. 2020 నుంచి పీఎంఓ ఆఫీసులో డిప్యూటీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. అయితే ఆమె సేవలు 2026 వరకు ఉండగా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ తెలంగాణకు వచ్చారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి సర్కార్ ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించారు. అయితే సీఎంఓ ప్రత్యేక కార్యదర్శిగా స్మితా సబర్వాల్ వ్యవహరించగా ఆమె స్థానంలో ఆమ్రపాలి నియమించనున్నారన్న ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు హెచ్ఎండీఏ కమిషనర్‌గా నియమించింది ప్రభుత్వం.

**ప్రభుత్వం బదిలీ చేసిన ఐఏఎస్‌లు వీళ్లే..**

1. హెచ్ఎండీఏ అదనపు కమిషనర్‌గా అమ్రాపాలి కాటా
2. డిప్యూటీ సీఎం ఓఎస్డీగా కృష్ణ భాస్కర్
3. అగ్రికల్చర్ డైరెక్టర్‌గా బి.గోపి
4. ట్రాన్స్ కో, జెన్ కో ఛైర్మన్ అండ్ ఎండీగా రిజ్వీ
5. ట్రాన్స్‌కో జేఎండీగా సందీప్

6లో ▶

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మంథని ఎంపీపీ కొండ శంకర్



మంథని( ప్రశ్న న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని హైదరాబాదులో మంథని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొండ శంకర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు జాగిరి సదానందం మూల పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు



నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కరుణమయుడు ఏసు క్రీస్తు జన్మదిన ముందస్తు వేడుకల ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాలులో ఈ వేడుకల ను నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే క్రిస్మస్ సీజన్ ను పురస్కరించుకొని ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఒక సాధారణ పశువుల పాకలో జన్మించినా తన వ్యక్తిత్వం తో లోకానికి రారాజు అయినారని, యేసుక్రీస్తు మరణ సమయం లో కూడా కరుణ చూపించారని అందుకే ఆయన లోకానికి ప్రభువు అయ్యారని తెలిపారు. ఈ ఆసుపత్రి లో జనవరి 1వ నూతన సంవత్సర వేడుకల మొదలు కొని అన్ని వర్గాల పండుగలను జరుపుకుంటూ చివరి నెల డిసెంబర్ లో క్రిస్మస్ వేడుకలతో సంవత్సరం ముగుస్తుందని హర్షం వ్యక్తం చేశారు.ఆసుపత్రి సిబ్బంది. నర్సింగ్ విద్యార్థులు ఏసు క్రీస్తు జన్మ వృత్తాంతంనకూ సంబంధించిన రూపకాన్ని ప్రదర్శించి, విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అదేవిధంగా సి ఎస్ ఐ చర్చ్ బృందం ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది తో కలిసి సంగీత వాయిద్యాలతో క్రిస్మస్ గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ప్రతిమ రాజ్,జాన్, సుకుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్, వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్స్, నర్సింగ్ ఆఫీసర్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భాధ్యతలు స్వీకరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని (ప్రశ్న న్యూస్)తెలంగాణ సచివాలయంలో వేద పండితుల ఆశీర్వచనంతో సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్. పరిశ్రమలు వాణిజ్యం.శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి గా భాధ్యతలు స్వీకరించిన దుద్దిల్ల శ్రీధర్ బాబు కు వేద పండితులు మంత్రోచ్ఛరణలు చేసి మంత్రి శ్రీధర్ బాబుకి ఆశీర్వచనాలు అందజేశారుఆయనకు ఆయా శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాజేడు ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన మండల కమిటీ ఎన్నిక



వాజేడు (ప్రశ్న న్యూస్ )వాజేడు మండల వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నూతన మండల కమిటీ ఎన్నిక గురువారం వాజేడు మండల కేంద్రంలో జరిగింది మండల అధ్యక్షులుగా కావిరి నరసింహారావు ఉపాధ్యక్షులుగా చెన్నం సరబాబు. ప్రధాన కార్యదర్శిగా బొల్లె ముత్యాలరావు. కోశాధికారిగా.బొల్లె వెంకటేశ్వర్లు.సలహాదారుగా కోర్స యుగంధర్.ఎన్నికైనారు ఈ సందర్భంగా నూతన ఐజేయు వాజేడు మండల కమిటీ అధ్యక్షులు కావిరి నరసింహారావు మాట్లాడుతూ మిత్రులందరికీ మండలంలోని సమస్యలపై త్వరితగతిన స్పందిస్తూ ప్రజలకు ప్రభుత్వ అధికారులకు వారధిగా పని చేయాలని బాధితులకు పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలాగా మన వంతు గా కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుండి మనకు రావలసిన హౌసింగ్ కానీ ఇంటి స్థలాలు గాని అక్రిడేషన్ల విషయంపై నిరంతరం పోరాడతానని అన్నారు ఈ కార్యక్రమంలో కావిరి నరసింహ రావు. చెన్నం సరబాబు.బొల్లె వెంకటేశ్వర్లు చెన్నం మోహన్ రావు.బొల్లె ముత్యాలరావు. సోమిడి మనోజ్ కుమార్. ఉదయ్ భాస్కరు. రేపాకుల శివ.కోర్స యుగంధర్.ఎస్సార్ సెవెన్ టీవీ వెంకటాపురం రిపోర్టర్ చంటి పాల్గొన్నారు

# ఆక్రమణలు బయటపెట్టినందుకు మా మీద నిందలు వేస్తున్నారు

### 13 వార్డు కౌన్సిలర్ వనచర్ల విమల



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం మున్సిపాలిటీ 13వ వార్డ్ లో ఖాళీ స్థలం కనపడితే కొంతమంది ఏ కాగితాలు లేకుండానే రూములు కట్టి ఆన్లైన్ లొ ఇంటి నంబర్లు తీసుకుంటు కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తుంటే అటు మున్సిపాలిటీ, ఇటు రెవిన్యూ వారికి తెలియచేసినందుకు స్థానిక కౌన్సిలర్ అయిన నాపై, నా భర్తపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్థానిక వార్డ్ కౌన్సిలర్ వనచర్ల విమల ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బర్మాకాంప్ పాత బిల్డింగ్ ఆఫీస్ అంగన్వాడీ సెంటర్ దగ్గర ప్రభుత్వం భూమి 500గజాలు స్థలం ఆక్రమణకు గురవుతుంటే స్థానిక కౌన్సిలర్ గా భాద్యతతో మున్సిపల్ కమీషనర్ కు పిర్యాదు చేసానని, ఇల్లు లేనప్పటికి నెంబర్ లు తీసుకుంటే కమీషనర్ కు మళ్ళీ పిర్యాదు చేసి ఇంటి నంబర్లు తీయించటం జరిగిందన్నారు. ఆ స్థలంలో ఓపెన్ జీమ్, పార్క్ సాంక్షన్ చేయిస్తే టెండర్ వచ్చిన కాంట్రాక్టర్ ని కూడ కొట్టటం జరిగిందని మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో ఈ కేసు ప్రస్తుతం హైకోర్టులొ నడుస్తుందన్నారు. సిఎంపీఫ్ ఆఫీస్ వెనక భాగంలొ ఎప్పటి నుండో ఉన్న గవర్నమెంట్ బోర్డు తీసేసి ఒకరు 380గజాలు స్థలాన్ని ఆక్రమిస్తుంటే తానే తహసీల్దార్ కు ఫిర్యాదు చేసి ఆ ఇంటి నెంబర్ ని తీయించి ఆ స్థలాన్ని ప్రభుత్వ పరం చేసినట్టు తెలిపారు. సింగరేణి సరేండర్ చేసిన 3వేల గజాల స్థలంలొ సుబ్బయ్య నగర్ లొ ఉండే గొల్లపల్లి దయానంద్ తమ్ముడు రెండు ఇళ్లు, కూతురు 300గజాలు, కొడుకు 1500గజాలు, దయానంద్ 1500గజాలు, రెండు సింగరేణి ఇల్లులు ఆక్రమించుకున్నారన్నారు. సింగరేణి ఈ స్థలాన్ని దయానంద్ కుటుంబానికి సరేండర్ చేసినట్టు ఎటువంటి కాగితాలు లేనప్పటికి ప్రభుత్వ స్థలాన్ని తమ భూమి అంటున్నారని, దయానంద్ తదితరుల ఆక్రమణలో ఉన్న సింగరేణి ప్రభుత్వానికి సరేండర్ చేసిన ఈ స్థలాన్ని 13 వార్డు బర్మాకాంప్ లొని అర్హులైన పేదవారికి ఇవ్వాలని ఆమె జిల్లా కలెక్టర్ ను కోరారు. సింగరేణి మాజీ ఉద్యోగి అరుణోదయం పిల్లలు సింగరేణి సరేండర్ భూమిలో 500 గజాల స్థలంలొ ఇల్లు, కూతురికి ఒక ఇల్లు, తిరిగి వీరి ఇంటి వెనక 1500గజాల స్థలంలొ చిన్న చిన్న ఇళ్లు కట్టి వాటికీ ఆన్లైన్లో ఇంటి నంబర్స్ తీసుకుని ఏ కాగితాలు లేకుండ గవర్నమెంట్ వారు ఫెన్సింగ్ వేసిన స్థలంలొ ఇళ్లు కట్టి తిరిగి మా మీద నిందలు వేస్తె అబద్దం నిజం కాదు కదా అన్నారు.

### ఆక్రమణలను అడ్డుకోరా?

గతంలో ఈ స్థలం 14వార్డు పరిధిలో ఉండగా నలుగురు కౌన్సిలర్స్ పాలనలో బయటకు రాని ఈ కబ్జాలు, ఇంటి నంబర్స్, మహిళా కౌన్సిలర్ గా తాను గెలిచినప్పుడు రావడం గమనించాల్సిన విషయమన్నారు. ప్రభుత్వ స్థలం అని ఆర్జీఓ, తహసీల్దార్ పంచనామా చేసి ఫెన్సింగ్ వేసిన స్థలంలో కొందరు దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి ఇళ్ళు నిర్మిస్తుంటే తహసీల్దార్ ఏం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

# 100 ఎకరాల్లో తెలంగాణకు కొత్త హైకోర్టు

### - సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వచ్చే జనవరిలో తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం (డిసెంబర్ 14) హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే, ప్రభుత్వ ముఖ్య అధికారులతో హైదరాబాద్ లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసీఆర్ హెచ్ఆర్డీ) లో సంబంధిత అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుత హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవనాన్ని నిర్మించాల్సిన అవశ్యకతను చీఫ్ జస్టిస్, న్యాయవాదులు ఈ సందర్భంగా సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ పరిధిలో 100 ఎకరాల్లో హైకోర్టు నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని సీఎంను కోరారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. సంబంధిత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా కొత్త జిల్లాల్లో కోర్టు కాంప్లెక్స్ ల నిర్మాణానికి కూడా చొరవ చూపాలని చీఫ్ జస్టిస్, న్యాయవాదులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న హైకోర్టు భవనం హెరిటెజ్ బిల్డింగ్ కాబట్టి దాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని కూడా సీఎం గుర్తు చేశారు. ఆ భవనాన్ని రినోవేషన్ చేసి సిటీ కోర్టుకు లేదా ఇతర కోర్టు భవనాలకు వినియోగించుకునేలా చూస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎస్ శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్ తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై వాడివేడిగా సమీక్ష

### - మంత్రుల ఆగ్రహం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.2400 కోట్ల రూపాయలతో చేపట్టిన ఇందిరా, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను రీ డిజైనింగ్ పేరిట 13 వేల కోట్లకు ఎందుకు పెంచాల్సి వచ్చిందని భట్టి విక్రమార్క అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్ట్ అంచనా వ్యయం పెంచడం వల్ల అదనంగా ఆయకట్టు పెరిగిందా? అని అడగ్గా.. అధికారులు ఏమాత్రం పెరగలేదని అంతే ఆయకట్టు ఉందని సమాధానం చెప్పారు. ఆయకట్టు పెంచకుండా రీ డిజైనింగ్ పేరుతో ప్రాజెక్టు అంచనాలను పెంచి ప్రజల సంపదను దుర్వినియోగం చేయడం సరికాదని అన్నారు. ఇప్పటి వరకు సీతారామ ప్రాజెక్టులో జరిగిన పనుల గురించి వాస్తవాలు చెప్పాలని ఆదేశించడంతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇరిగేషన్ అధికారులు వివరించారు. రాష్ట్ర సచివాలయంలోని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్ లో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఇరిగేషన్ అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని డిండి, ఉదయ సముద్రం, బ్రాహ్మణ వెళ్ళంల, ఎస్ ఎల్బీసీ టన్నెల్, నక్కలగండి, చర్ల, రిజర్వార్లు, బునాది గాని పిలాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి మూసి కాలువల పెండింగ్ పనులు పురోగతి గురించి వాడి వేడిగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రాజెక్టు మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు పూర్తయిన బ్యారేజీ కెనాల్స్ పనులు, పెండింగ్లో ఉన్న పనులు, చేయాల్సిన భూసేకరణ, కోర్టు కేసులు, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతుల గురించి మంత్రులకు వివరించారు. బ్యారేజ్ నిర్మాణానికి ఇంకా ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ రావాల్సి ఉందని, రెండు నెలల్లో వచ్చే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. హెడ్ వర్క్ దగ్గర పనులు పూర్తి చేయకుండా చివరి కాలువల వద్ద పనులు పూర్తి చేసి ప్రాజెక్టు పురోగతిలో ఉందని చెప్పడం వల్ల కలిగే ప్రయోజనం ఏంటి అన్న దానిపై అధికారులు సమాధానం చెప్పకుండా నీళ్లు మింగారు. నిజాలను దాచిపెట్టకండి వాస్తవాలు చెప్పండి అంటూ అధికారులను సుతిమెత్తగా మందలించారు. శబరి, గోదావరి నదులు కలిసిన చోట 365 రోజుల పాటు గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చే ప్రాంతాన్ని విస్మరించి సీతారామ ప్రాజెక్టుగా రీడిజైనింగ్ చేసి లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టడం వల్ల అంచనా వ్యయం పెరిగింది తప్పా పది సంవత్సరాలుగా అదనంగా ఒక ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా అని అధికారులను నిలదీశారు.



గతంలో రూపొందించిన ఇందిరా సాగర్ ప్రాజెక్టును యధావిధిగా కొనసాగిస్తే ఇప్పటివరకు పనులు పూర్తయ్యి నీళ్లు వచ్చే అవకాశం ఉండేదని, ఇందిరా సాగర్ ప్రాజెక్టు డిజైనింగ్ కరెక్టుగా నే రూపొందించారని అధికారులు చెప్పారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హెడ్ వర్క్స్ పూర్తి చేయకుండా చివరి కాలువలు పూర్తి చేసుకుంటే ఫలితం ఏముంటుందని అధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వం రెండు మూడు వందల కోట్ల రూపాయలతో పూర్తయ్యే సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేసి వేల కోట్లతో కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడం వల్ల ప్రజలపై భారం మోపిందన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను నాలుగు రకాలుగా విభజించాలని ఆదేశించారు. ఆరు నెలల్లో పూర్తయ్యే ప్రాజెక్టులు, ఏడాదిలోగా పూర్తయ్యే ప్రాజెక్టులు, 18 నెలల్లోగా ప్రాజెక్టులు 24 నెలల్లో పూర్తయ్యే ప్రాజెక్టులు గుర్తించి వాటి కావాల్సిన బడ్జెట్ అంచనా వ్యయాన్ని రూపొందించి వెంటనే నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖలో ఎన్నికలకు ముందు పిలిచిన టెండర్లను వెంటనే నిలిపివేయాలని, వర్క్ అలాట్మెంట్ చేసిన వాటిని కూడా ఆపివేయాలని ఆదేశించారు. చెరువుల మరమ్మతులు, చెక్ డ్యాముల నిర్మాణం కోసం, ఎమ్మెల్యే నుంచి వచ్చే సిఫారసులను స్వీకరించి వాటికి కావలసిన నిధుల మంజూరుకి కృషి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గత ప్రభుత్వం రీడిజైనింగ్ చేసిన సీతారామ ప్రాజెక్టు వల్ల వెనక్కి పోలేము, ముందుకు పోలేమన్నట్టుగా ఉందని ఇది బ్యాడ్ రీ డిజైనింగ్ లా ఉందని అసంతృప్తిని వ్యక్తం చేశారు.

### - అధికారులపై పొంగులేటి ఆగ్రహం

సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన వివరాలు సమగ్రంగా చెప్పని అధికారులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యారేజీ హెడ్ వర్క్ నుంచి చివరి కెనాల్ వరకు ఫేజ్ ల వారీగా ఆయన జరిగిన పనుల గురించి అధికారులను అడిగారు. తత్తరపాటు సమాధానాలు చెప్పడంతో మీరు చేసే పని పైనే మీకు అవగాహన లేకుంటే ఎలా అంటూ ఈఈని మందలించారు. ప్రతి సాగునీటి ప్రాజెక్టు గురించి చాలా లోతుగా మంత్రులు చర్చించారు. అదేవిధంగా నాగర్జున సాగర్ జలాశయంలో ఉన్న నీటి నిల్వలు వాటి వాడకం గురించి తెలుసుకున్నారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల్లో భారీగా అవకతవకలు

**- ఆయుష్ డైరెక్టర్ హరిచందన పై చర్యలకు డిమాండ్ - పి సి ఐ సర్టిఫికెట్ పోస్టు ద్వారా చేరుతుంది కానీ పోస్టల్ బ్యాలెట్ మాత్రం చేరదా.?**

**- 20వేల పోస్టల్ బ్యాలెట్ లో 6500 రిజెక్ట్ చేయడానికి గల కారణాలు ఏమిటి.?**

**- ఆయుష్ విభాగం లో, తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ లొ అనేక అవకతవకలు ఉన్నాయి, పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని ప్రభుత్వానికి వినతి**



**ఫార్మసీ కౌన్సిల్ ఖజానా దాదాపు రూ.1 కోటి బూడిద పాలు చేసిన ఆయుష్ డైరెక్టర్ దాసరి హరిచందన**

రాష్ట్ర వ్యాప్తంగా 53వేల ఫార్మసిస్టుల భవిష్యత్తును, జీవితాలను దుర్భరంగా భ్రష్టు పట్టస్తున్న ఆయుష్ డైరెక్టర్ దాసరి హరిచందన పై వెంటనే విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో దాదాపు ? 80 లక్షల నుండి కోటి రూపాయలు ఖర్చు ఉంటుందని ఫార్మసీ కౌన్సిల్ ఖజానాను బూడిద పాలు చేసిన ఆయుష్ డైరెక్టర్ దాసరి హరిచందన పై రేవంత్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

హైదరాబాద్( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతు పూర్తిగా విఫలమైన రిటర్నింగ్ అధికారి, ఆయుష్ డైరెక్టర్ దాసరి హరిచందన, కార్యాలయ సిబ్బంది అక్రమాల పై పూర్తిస్థాయి విచారణ చేపించాలని తెలంగాణ ఫార్మా సొసైటీ, రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సంజయ్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమొదట ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంబం 10 నవంబర్ 2023 అని న్యూస్ పేపర్ లో 31 ఆగస్టు 2023 న నోటిఫికేషన్ ఇచారు.కానీ 7 నవంబర్ 2023 న మళ్ళీ పేపర్ లో నోటిఫికేషన్ ఇచ్చారని సార్వత్రిక ఎన్నికల కారణంగా 11 డిసెంబర్ 2023 కు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఓటింగ్ జరిగాక దాదాపు ఒక్క నెల పాటు ఓట్లను లెక్కించకుండ అలాగే కాలక్షేపం చేయడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఈ లోపు ఓట్లన్నీ తారు మారు అయ్యే అవకాశాలు 100% ఉంటాయన్నారు.సార్వత్రిక ఎన్నికల కోడ్ వున్నట్టు 31 ఆగస్ట్ న అని అందరికీ తెలుసుఅలాంటప్పుడు ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలు ఎందుకు నిర్వహించారు.మొత్తం ఓట్లు 53 వేలు, కానీ 29,594 వాళ్ళు లెక్క చూపింది. 23,406 ఓట్ల లెక్క ఎక్కడ.? అని ఆయన మండిపడ్డారు.



**ఎంక్వైరీ కమీషన్ ను వెయ్యాలి: ఆకుల సంజయ్ రెడ్డి ఓట్ల లెక్కింపు-అవకతవకలు**

1.ఫామ్ డి డిక్లరేషన్లు లో సీరియల్ నంబర్, బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబర్ లేదు
2.ఫామ్ డి పై పెట్టిన సిగ్నేచర్ ఫార్మసిస్ట్ కౌన్సిల్ లో చేసిన సిగ్నేచర్ వెరిఫై చేయాలి
3. 53 వేల ఫార్మసిస్ట్ ఓటర్ల లో రిజిస్టర్ పోస్టులు ఎంతమందికి చేరాయి.?
4.రెండు రోజుల్లో అడ్రెస్స్ దొరకక పోతే పోస్ట్ మెన్ రిటర్న్ పోస్ట్ చేయడం ఏమిటి
5.ఫార్మసిస్ట్ కౌన్సిల్లో రిజిస్ట్రేషన్ చేసినప్పుడు సర్టిఫికేట్ ఇంటికి పోస్ట్ చేరుతుంది, కానీ పోస్టల్ బ్యాలెట్ మాత్రం చేరదు విడ్డూరం.
6.నేరుగా అభ్యర్థి కౌన్సిల్ కి సర్టిఫికేట్ తో వెళ్ళిన రిటర్న్ అయిన బ్యాలెట్ పోస్ట్ ఇవ్వని వైనం.?
7.20 వేల ఓట్లు పోస్ట్ ద్వారా పోల్ అవుతే 6500 రిజెక్ట్ ఎలా చేశారు.? కారణాలు ఎందుకు చెప్పరు.?
8.సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి, ఫార్మసిస్ట్ ల సంతకాలు వెరిఫై చేయాలి

## ఓయూలో విద్యార్థుల ఆందోళన.. ఉద్రిక్తత

**హైదరాబాద్** గురవారం నాడు ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు అందోళనకు దిగడంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పాడింది. యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఓయూ లైబ్రరీ నుండి పరిపాలన భవనం వద్దకు ర్యాలీగా వచ్చారు. పరిపాలన భవనంకు ఉన్న మూళ్ళ కంచెలు తొలగించాలని విద్యార్థుల డిమాండ్ చేసారు. ఇకనైనా ఓయూ వీసీ నియంతృత్వ పాలన విడాలని డిమాండ్ చేసారు. పరిపాలన భవన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసారు.

## సిఎం రేవంత్ రెడ్డి ఫార్మసిటీ ప్రకటన

### - స్పందించిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**రంగారెడ్డి** ఫార్మాసిటీ భూములతో కాంగ్రెస్ పార్టీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఫార్మాసిటీ ని రద్దుచేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేసి ఆభూములను రైతులకు తిరిగిఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారు. అదేవిధంగా ఫార్మాసిటీ ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించి అక్కడ శాటిలైట్ టౌన్షిప్ లను ఏర్పాటు చేస్తామని మాట మార్చారు. అక్కడ టౌన్షిప్ ల ఏర్పాటు అనేది రియల్ ఎస్టేట్ వ్యాపారం కాకుంటే ఇంకేంటని ప్రశ్నించారు. ఫార్మాసిటీ ఏర్పాటు ప్రతిపాదనే గతంలో కాంగ్రెస్ తీసుకు రావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రపంచం మెచ్చే గ్రీన్ ఫార్మాసిటీ ని, ఫార్మా యూనివర్సిటీ ని, టౌన్ షిప్ లను ఏర్పాటుచేస్తామంటే వ్యతిరేకించిన వారు వ్యాపారం అధికారంలోకి వచ్చి అక్కడ టౌన్షిప్ ల ఏర్పాటు చేస్తామనడం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం తగదని అన్నారు. రైతులకు భూములు తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా రైతులకు భూములు ఇచ్చేయలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి గ్యాంగ్ అరెస్టు

**రాచకొండ** రాజమండ్రి నుంచి ఉత్తర్ ప్రదేశ్ కి గంజాయి తరలిస్తున్న అంతర్జాతీయ ముఠాని ఎస్ఓటి ఎల్బీనగర్ సహాయంతో అరెస్ట్ చేసిన అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు. నిందితుల వద్ద నుంచి కోటి రూపాయలు విలువజేసే 360కేజీల గంజాయి, ఒక కార్ ను పోలీసులు సీజ్ చేసారు. రాజమండ్రి నుండి ఉత్తరప్రదేశ్ కు కారులో గంజాయి తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ముగ్గురు నిందితుల్ని అరెస్టు చేసినట్లు రాచకొండ సి పి సుధీర్ బాబు తెలిపారు.

## తెలంగాణ శాసనసభ స్పీకర్ గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌కి ఫిలింనగర్ కల్చరల్ కమిటీ(ఈఔఅఅ) సభ్యులు చేసిన సన్మానం



ఈ గౌరవప్రద సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఫిలింనగర్ కల్చరల్ కమిటీ(ఈఔఅఅ) సభ్యులు ప్రెసిడెంట్ ఆదిశేష గిరి గారు, హానరబుల్ సెక్రటరీ ముళ్ళపూడి మోహన్ గారు, జాయింట్ సెక్రటరీ పెద్దిరాజు గారు, ఎక్స్ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ గారు, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈఔఅఅ ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ సమక్షంలో పుష్పగుచ్ఛము ఇచ్చి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.ప్రొడ్యూసర్ మరియు ఈఔఅఅ సెక్రటరీ మోహన్ గారు మాట్లాడుతూ గడ్డం ప్రసాద్ కుమార్ గారు శాసనసభ స్పీకర్ గా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉంది. మా ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి విచ్చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి ప్రత్యేకంగా నా తరఫున మరియు మా కమిటీ సభ్యులు తరఫున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం అన్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ : నన్ను ఇలా ఈ సన్మానానికి ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉంది. ఈఔఅఅ చాలా అభివృద్ధి చెందింది. ఇక్కడికి రావడం నా స్నేహితుల్ని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇలా ఈఔఅఅ ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేయాలని ఇంకా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. ఈఔఅఅ కి నా వంతు కావాల్సిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని తెలియచేశా. ఇలా నన్ను ఆహ్వానించి సన్మానించినందుకు ఈఔఅఅ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు.తెలంగాణ శాసనసభ స్పీకర్ గా ఎన్నికైనందుకుగాను గడ్డం ప్రసాద్ కుమార్ గారికి చేసిన సన్మానం విజయవంతమైనది


## రిమ్స్ వైద్యుడు క్రాంతి కుమార్ సస్పెన్షన్

**అదిలాబాద్** జిల్లాకేంద్రం రిమ్స్ లో బుధవారం చోటు చేసుకున్న ఘటనకు సంబంధించి సంబంధిత వైద్యుడు క్రాంతి కుమార్ ను బాద్యుడిని చేస్తూ విధుల నుంచి తొలగిస్తున్నట్లు రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ మీడియాకు వెల్లడించారు. నిన్న జరిగిన పరిణామాల అనంతరం స్పందించిన ఆయన నేడు మీడియాతో మాట్లాడారు.... రిమ్స్ లో చోటు చేసుకున్న ఘర్షణలకు సంబంధించి ఆ సమయంలో విధుల్లో ఉన్న డాక్టర్ క్రాంతిని బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు తెలియజేశారు.. అలాగే ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపేందుకు పదిమంది సభ్యులతో కమిటీ వేసినట్లు తెలిపారు. కమిటీ ఇక్కడ చోటు చేసుకున్న పరిణామాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఐదు రోజుల్లో తమకు నివేదికను అందిస్తుందని, దాని ప్రకారమే తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు...

## భూ తగదాలతో యువకుని దారుణ హత్య

**రాజన్న** భూ తగదాల నేపథ్యంలో ఒక యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు.తంగళ్లపల్లి మండలం నరసింహులపల్లి గ్రామంలో భూ తగదాలతో గొడ్డలితో దాడి చేసి దారుణ హత్యచేసారు. చిన్న నాన్న కొడుకు రాకేష్(24) అనే వ్యక్తి పై ధ్యాగ తిరుపతి గొడ్డలితో దాడి చేసాడు. గొడ్డలితో రాకేష్ తలపై బలంగా కొట్టడంతో రాకేష్ కు తీవ్ర గాయం అయింది, రాజేష్ ఘటన స్థలంలో కుప్పకూలిపోయాడు. అతడిని హుటాహుటిన సిరిసిల్ల ప్రధాన ఆసుపత్రి కి తరలించారు. మధ్యలో మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ద్యాగ తిరుపతి ఘటన స్థలం నుండి పరారైయాడు.

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని కలిసిన టీడీపీ నేతలు మొహమ్మద్ షరీఫ్, పిల్లి మాణిక్యరావు



**విజయవాడ** కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో జోన్ల వారీగా నియమించిన ఐఏఎస్ అధికారులు (రోల్ అబ్జర్వర్స్) ఎన్నికల సంఘం విధుల్ని విధిగా పాటించడం లేదని, వారు తమ విధులు సక్రమంగా నిర్వహించేలా ఏపీ ఎన్నికల కమిషనర్ కు టీడీపీనేతలు ఫిర్యాదు చేసారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పాత ఇంటి డోర్ నెంబర్లతోనే ఓటర్ జాబితా ఇచ్చారని, జనవరి 5 న ఇచ్చే కొత్త జాబితాలో కొత్త ఇంటినంబర్ల ప్రకారమే ఓటర్ల వివరాలు ఉండేలా చూడాలని కోరారు. ఓటర్ల జాబితాలోని పొరపాట్లు.. రాష్ట్రంలోని అధికారులు చేస్తున్నతప్పులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈసీకి నేతలు విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాలు, సూచనలను కూడా ఖాతరు చేయకుండా వైసీపీ నేతల ఆదేశాలే పరమావధిగా పనిచేస్తున్న అధికారులు, కొందరు కలెక్టర్లపై కఠినచర్యలు తీసుకోవాలని ఏపీ ఎన్నికల ప్రధానాధికారిని కోరారు.

# హిందూ ముస్లిం భాయ్ బాయ్

### - గోడపత్రాలు విడుదల



**బద్వేలు** బద్వేలు పట్టణం లోని ఆంధ్ర ప్రదేశ్ బి.సి చైతన్య సమితి కార్యాలయంలో గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యాన డిశంబర్ 19 వ తేదీన జరుగనున్న ముస్లిం సమైక్యతా దినోత్సవ కార్యక్రమ వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యోగివేమన విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ మొదట మనమందరం మనుషులం తర్వాత భారతీయులం కులాలకూ మతాలకూ అతీతంగా మనిషిని మనిషి ప్రేమించాలి గౌరవించాలి అప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ మానవ ధర్మాలను పాటిస్తూ ప్రేమ భక్తి కలిగి మానవులందరూ జీవించాలని అన్ని మత గ్రంధాలు చెబుతున్నాయి. హిందూ ముస్లింలు మరియు ఇతర మతాలవారు సోదరభావంతో జీవించినపుడే మానవులంతా ప్రశాంత జీవనం గడగడమని అన్నారు.బి.సి చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బి.సి రమణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసిన అష్ఫుడల్లా ఖాన్,బిస్మిల్ రాంప్రసాద్ అను హిందూ ముస్లిం స్నేహితులను బ్రిటీషు ప్రభుత్వం ఉరితీశారు. వారు అమరుదలైన రోజు డిశంబర్ 19 వ తేదీ జైభారత్ ఆధ్వర్యాన నెల్లూరు పట్టణం లో మరియు బద్వేలు జరుగు పట్టణం లో జరుగు జయహో భారత్, హిందూ ముస్లింల సమైక్యతా దినోత్సవ కార్యక్రమ సభలను జయప్రదం చేయవలసినదిగా కోరినారు. ఈ కార్యక్రమంలో బద్దె కలాపీఠం అధ్యక్షులు సాంబశివారెడ్డి,ముస్లిం మైనారిటీ నాయకులు మహబూబ్ భాష(బిగ్ బాస్),పట్టణ అభివృద్ధ కమిటి కన్వీనర్ నానబాల వెంకటేశ్వర్లు,ఆవాజ్ కమిటి అధ్యక్ష కార్యదర్శులు యస.ఎ సత్తార్,అన్వర్ భాష, సభ్యులు రసూల్, ఖాజాగౌస్,సంధాని భాష, రిటైర్డ్ తహశిల్దారు రఘురామయ్య, జాతీయ బి.సి సంక్షేమ సంఘ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు. రమణయాదవ్, యస.యన్ సుబ్బరాయుడు, రంగరాజు, డి.బి.యఫ్ రాష్ట్ర కార్యవర్గసభ్యులచిన్నయ్య,రవితదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పంటకు.. ప్రతి ఎకరాకు పంట నష్ట పరిహారం తక్షణమే చెల్లించాలి

### - దేవినేని ఉమా



**విజయవాడ** జి కొండూరు మండలం కవులూరు లో తుఫానుకు దెబ్బతిన్న పొలాలను రైతులతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరిశీలించారు. నాలుగేళ్లుగా కాలువలు, డ్రైన్లలో పూడిక తీయక నీరు బయటికి వెళ్ళక భారీగా నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఉమా మాట్లాడుతూ రైతులు ఆర్ బి కే ల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు అవి రైతు బోగస్ కేంద్రాలు. మేము కొనుగోలు చేయం మిల్లర్ల వద్దకు వెళ్ళమని చేతులు దులుపుకుంటున్నారు. ప్రకృతి విపత్తు వల్ల కొంత నష్టం జరిగితే వైసిపి ప్రభుత్వ అసమర్ధత, నిర్లక్ష్యం వల్ల భారీ నష్టం జరిగింది. తాడేపల్లి కొంపలోంచి ముఖ్యమంత్రి బయటకు వచ్చి దెబ్బతిన్న పొలాల్లో తిరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి జువ్వా రాంబాబు, తాడికొండ భాస్కరరావు తనికెళ్ళ సంపత్, నూతక్కి సునీల్, మన్నం వెంకట్రావు, సుఖవాసి శ్రీహరి, పటాపంచల నరసింహారావు, పూర్ణయ్య, ఆంజనేయులు, బుచ్చిబాబు, గాంధీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై కక్ష కట్టిన జగన్ రెడ్డి

### - టీడీపీ అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరిస్తాం

### - టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**విజయవాడ** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోగా నిరసలు చేస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తానని బెదిరించడం జగన్ రెడ్డి అధికారమదానికి నిదర్శనమ ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అరోపించారు. ఒక్క చాన్స్ ఇస్తే తెలంగాణ కంటే ఎక్కువ జీతమిస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఐదేళ్లవుతున్నా ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయలేదు? పొరుగు రాష్ట్రంతో సమానంగా జీతం పెంచకపోగా ఆదాయ పరిమితి అస్త్రంతో అంగన్వాడీలకు సంక్షేమంలో కోత పెట్టావ్. నువ్వు జీతాలు పెంచక, సంక్షేమం అందించక అంగన్వాడీలు ఎలా బతకాలి జగన్ రెడ్డీ? ఇదేనా రాజన్న పాలనంటే? చంద్రబాబు గారు రూ. 4,200గా ఉన్న అంగన్వాడీల జీతాన్ని రూ. 10,500 పెంచితే జగన్ రెడ్డి వారిని మోసం చేశాడు. అంగన్వాడీలపై జగన్ రెడ్డి కక్ష కట్టాడు. వారితో వెట్టిచాకిరీ చేయించుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారు. ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుతో లాఠీ చార్జ్ చేయిస్తున్నారు. ప్రశ్నిస్తే మెమో ఇచ్చి బెదిరిస్తున్నారు. రాష్ట్రమేమైనా నీ తాత జాగీరా జగన్ రెడ్డీ ? నీకు అంగన్వాడీలు శాశ్వతంగా మెమో ఇచ్చే రోజు దగ్గర్లోని ఉంది జగన్ రెడ్డీ. అంగన్వాడీల న్యాయపోరాటానికి తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి మద్దతు తెలుపుతోంది. టీడీపీ అధికారంలోకి రాగానే అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేరుస్తాం. సంక్షేమ పథకాలను అందిస్తామని అయన అన్నారు.

# నళినికి న్యాయం చేయండి

**హైదరాబాద్ :** డీఎస్పీ నళిని... దోమకొండ నళిని... ఈమె చాలా మందికి గుర్తుండే ఉంటుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తన పదవిని వదిలేశారు నళిని. 12ఏళ్ల క్రితం పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. మళ్లీ ఇన్నేళ్లకు ఆమె పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ పడిపోయింది... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో... నళినిని గుర్తుచేసుకుంటున్నారు చాలా మంది. సోషల్ మీడియా ఆ పేరు బాగా వినిపిస్తోంది. ఆమెను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోవచ్చు కదా అంటూ... సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తులు చేస్తున్నారు. అసలు నళిని ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆమె ఎందుకు పదవిని త్యాగం చేశారు. 2012లో తన డీఎస్పీ పదవికి రాజీనామా చేశారు నళిని. అది తెలంగాణ ఉద్యమకాలం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తున్న వారిపై లాఠీలు ఝుళిపించలేనంటూ... ఆమె ఉద్యోగానికి రాజీనామా చేశారు. తెలంగాణ ఏర్పడ్డాకే మళ్లీ ఉద్యోగం చేస్తా అంటూ.. డీఎస్పీ స్థాయి పదవిని వదిలేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేసి కేంద్రానికి తెలంగాణ ప్రజల ఆకాంక్షను బలంగా చాటారు. కానీ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆమె కనిపించకుండాపోయారు. ఉద్యమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత కూడా... నళిని గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అయినా... నళినిని మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోవాలని విజ్ఞప్తులు వెల్లువెత్తుఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగానికి రాజీనామా వేసిన ఆమెకు మళ్లీ న్యాయం చేయాలని అడుగుతున్నాయి. అయితే... వీటన్నింటికీ సమాధానంగా... నా మనసులో మాట అంటూ... నళిని పేరు మీద ఒక మెసేజ్ కూడా సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది.నా మనసులో మాట.. నేను డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసి 12ఏళ్లు పూర్తి అయిన తర్వాత కూడా... నన్ను ఇంకా జనం గుర్తుంచుకున్నారన్న విషయం ఈరోజు వస్తున్న మెసేజ్‌ల ద్వారా నాకు అర్థం అవుతోంది. చాలా సంతోషం.. నన్ను గుర్తుపెట్టుకున్న వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు చెప్తున్నా. కొందరు జర్నలిస్టులు వాయిస్ కావాలి అని అడుగుతున్నారు... నేను దీనికి సుముఖంగా లేను. ఎందుకంటే నేను ప్రస్తుతం ప్రశాంత జీవితం గడుపుతున్నాను. అందుకే ఇలా ప్రకటన చేయాల్సి వచ్చింది.ప్రస్తుతం నేను ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ యజ్ఞ బ్రహ్మగా వేద ప్రచారకురాలిగా, ఆర్ష కవయిత్రిగా తపోమయ జీవనం గడుపుతున్నాను. పూర్తి సాత్వికంగా మారాను. ఉద్యమ సమయంలో అంటే డిసెంబర్ 4, 2011న నన్ను సస్పెండ్ చేశారు. నాది దేశద్రోహం అన్నారు. చాలా బాధేసింది. సుష్మా స్వరాజ్ ఒక్కరే దాన్ని ఖండించారు. ఢిల్లీలో దీక్ష, తెలంగాణలో యాత్ర, పరకాల ఉపఎన్నికలో పోటీ, బీజేపీ సభ్యత్వం తీసుకోవడం ఇవన్నీ ఉద్యమంలో భాగంగానే చేశాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా నేను ఎవరినీ కలవలేదు. ఎపుడూ నా కోసం నేను ఏమీ అడగలేదు. నా రాజీనామాను విత్‌డ్రా చేసుకుంటున్నట్లు వినతి పత్రం ఎన్నడూ ఇవ్వలేదు. అలాంటప్పుడు ఇలా నేను సడెన్‌గా వార్తల్లోకి ఎలా వచ్చాను? ఇంతమందికి నా కాంటాక్ట్ నంబర్ ఎలా తెలిసింది? అనేది ఆశ్చర్యంగా ఉంది.ఏది ఏమైనా ఇప్పుడు కూడా నాకు యాచించడం ఇష్టం లేదు. ఆ అవసరం నాకు లేదు కూడా. ఒకవేళ ప్రజల ఒత్తిడి మేరకు, ప్రస్తుత ప్రభుత్వం అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ జాబ్ ఇచ్చినా... ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా నేను దానికి పూర్తి న్యాయం చేయలేను. రుమటైడ్ ఆర్థరైటిస్ వల్ల నా ఫిజికల్ ఫిట్నెస్ పోయింది.

చాలా కాలం గడిచింది కాబట్టి పోలీస్ ఆప్టిట్యూడ్‌ను కూడా నేను కోల్పోయాను. ఇక టెక్నికల్ విషయాలకు వచ్చినట్లైతే, పోలీస్ సర్వీస్ రూల్స్ నా నియామకాన్ని ఒప్పుకోవు. ఎవరైనా హైకోర్టులో పిల్ వేస్తే నా నియామకం రద్దు అవచ్చు కూడా. కొరివితో తల గోక్కున్నట్లు అవుతుంది. గతంలో ముఖ్యమంత్రి రోశయ్య ఇచ్చారు కదా అని వెళితే ఏం జరిగిందో.. 18నెలలు ఎంత ఇబ్బంది పడ్డానో నాకు ఇంకా గుర్తుంది. అందుకే నేను ఉద్యోగం అడగను. కానీ బతికి ఉన్నంత వరకు ఏదో రకంగా ప్రజాసేవ చేస్తూనే ఉంటాను.త్యాగి నుంచి యోగినీ అయ్యి పతాంజలి సంస్థ ద్వారా ఆయుర్వేదము, యోగాను ప్రచారం చేశాను. రోగిని కూడా అయ్యి కోలుకున్నా. ఇప్పుడు తపస్విని, నిత్యాగ్నిహోత్రినయ్యి సనాతన ధర్మ మూలాధారమైన వేదం, యజ్ఞమును ప్రచారం చేస్తున్నా. ఇదే మార్గంలో ముందుకు వెళ్లాలని భావిస్తున్నాను. ఆనాడు నాలో పొంగింది దేశభక్తి అయితే ఇప్పుడు నాలో దైవభక్తి ఉంది. ప్రస్తుతం నాలో క్షాత్రత్వం పోయి బ్రాహ్మణత్వం ప్రవేశించింది. అడగందే అమ్మైనా అన్నం పెట్టదు కదా... అలాగే ఆకలి వేయనిదే ఎవరు కూడా అన్నం కావాలి అని అడగరు

## పెళ్లి సందడిలో విషాదం

### - సిలిండర్ పేలి చిన్నారి మృతి

**చిత్తూరు** చిత్తూరు జిల్లా, పుత్తూరు పట్టణం, పరమేశ మంగళ వద్దగల జివిఆర్ కనెక్షన్ హాల్ నందు బుధవారం ఎన్టీఆర్ కాలనీ చెందిన యువకుని పెళ్ళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్త పెళ్ళి కుమారుడు పెళ్లి మండపం వద్ద ఏర్పాటు చేసిన స్వాగతం తెలిపే సిలిండర్ పేలి నారాయణవనం మండలంలో కసింమిట్ట గ్రామానికి చెందిన చాందిని 11 సంవత్సరాల చిన్నారి మృతి చెందింది. అలాగే తిరుపతికి చెందిన రాంబో ఈవెంట్ నిర్వాహకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసి హుటాహుటిన ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని చిన్నారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొత్తం మీద పెళ్ళి సందదిలో బాలిక స్వాగత సిలిండర్ పేలి మృతి చెందడంతో పెళ్ళి పందిళ్ళలో విషాదం అలుముకుంది. రిమోట్లో ఆపరేట్ చేయాల్సింది డైరెక్ట్ గా సిలిండర్ పెట్టడంతో ఈ ఘటన జరిగిందని మండపంలో ఉన్నవారు తెలిపారు.

## ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు అధికారులతో డీజీపీ సమీక్షా సమావేశం

**విజయవాడ** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి రాజేంద్రనాథ్ ఎన్.టి.ఆర్.జిల్లా, జగ్గయ్య పేట మండలం చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిదిలోని మద్రాస్ సిమెంట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ క్యాంపస్ లోని ఎంప్లాయిస్ ట్రైనింగ్ సెంటర్ లో డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. .సమీక్షా సమావేశంలో ఎన్.టి.ఆర్.పోలీస్ కమిషనరేట్ పరిధిలో కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం, నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు, మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాలపడే వారిపైన కఠిన చర్యలు, సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా అరికట్టడం, చేడు నడత కలిగిన వారిపై నగర బహిష్కరణలు, అలవాటు పడిన నేరస్తులపై పి.డి.యాక్ట్ లు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ మొదలగు అంశాలపై ఎన్.టి.ఆర్. పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏ విధంగా చర్యలు తీసుకున్నారు అన్న విషయాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా దొంగతనం కేసులు, కోట్లట కేసులు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరుగు నేరాలు ఘననీయంగా తగ్గినాయి అని, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం ద్వారా అధిక సంఖ్యలో శిక్షలు పడినాయని గుర్తించి జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ని డీజీపీ అభినందించారు.ఈ సంధర్భంగా డీజీపీ పోలీసు శాఖ సమర్థవంతంగా పని చేయడం వల్లే నేరాలు గణనీయంగా తగ్గాయని తెలియచేశారు. ప్రభుత్వం నుండి పూర్తి సహకారం లభించడం, పోలీసింగులో విన్నూత్న ఒరవడిని సృష్టించడం వల్లనే ఇది సాధ్యమైనదని, మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో మరింత మెరుగైన పోలీసింగ్ ను అందిస్తామని తెలియచేశారు.

## అందోళన బాటపట్టిన ఆశాలు

**విశాఖపట్నం** దోళనకు సిద్ధమైన ఆశావర్కర్ల తమ నిరసనలు కొనసాగి స్తున్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు విశాఖ లో 36 గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమం చేపట్టింది.

కనీస వేతనం, రిటైర్మెంట్ బెని ఫిట్స్, ప్రభుత్వ సెలవులు, సంక్షేమ పథకాల అమలు, గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చే యాలంటూ డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు గలమెత్తినిన దించారు.ప్రభుత్వం తమ సమ స్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తోందని ఆవే దన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే తమ సమస్యలనుపరిష్కరించాలనిడిమాండ్ చేశారు.

## దొంగలు అరెస్టు

**ఆచంట** పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట పరిసర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 3 లక్షల విలువైన చోరీ బ్యాటరీలు, పంపు మోటార్లు, ఎసీ ఔట్ డోర్ యూనిట్లు స్వాధీనం చేసుకున్నట్లు నరసాపురం డీఎస్పీ జీవీ పైడేశ్వరరావు తెలిపారు. ఈ సంధ్బంగా ఆచంట పోలీసు స్టేషన్ లో ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఆచంట పెదపేటకు చెందిన పొనుకు నరేష్ బాబు, పెనుమంచిలి గ్రామానికి చెందిన కవురు రవితేజ మరో ఇద్దరు నిందితులు గత కొంత కాలంగా వ్యసనాలకు బానిసై రాత్రి సమయంలో దొంగతనానికి పాల్పడ్డారు.పెళ్లిళ్లకు, ఫక్షంన్ లకు లైటింగ్ వేసి రిపేరుకు వచ్చిన 35 బ్యాటరీలు, 3 పంపు మోటార్లు 6 ఏసీలు ఉంచిన రేకుల షెడ్డుకు ఉన్న తాళం పగలగొట్టి దొంగిలించారు. దొంగిలించిన వస్తువులను అయినకాడికి అమ్ముకుని వచ్చిన సొమ్మును తమ అవసరాలుకు, జల్సాలకు ఉపయోగించుకుం టున్నారు. గురువారం అనగా ఈరోజు తెల్లవారుజామున ఖచ్చితమైన సమాచారం మేరకు ఆచంట ఎస్సై సిబ్బందితో కలిసి నిందితులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.ఈ కేసు లో ప్రతిభ కనబరిచిన ఎస్సై రాజ్ కుమార్ మరియు సిబ్బందిని అభినందించారు.

# అంగన్వాడి కేంద్రాల సేవలు యధాతధంగా జరగాలి

## - అంగన్వాడీ సెంటరులు మూతపడకుండ చూడండి - ఇంఛార్జి జిల్లా కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి



నంద్యాల : అంగన్వాడీల నిరవధిక సమ్మె సందర్భంగా చంటి పిల్లలు, గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఇంఛార్జి జిల్లా కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంగన్వాడి కార్యకర్తల ప్రత్యామ్నాయ సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు మరియు ఆయాలు నిరవధిక సమ్మెలో పాల్గొని ధర్నా చేస్తున్న సందర్భంగా అంగన్వాడి సెంటర్లు మూతపడకుండ చంటి పిల్లలు, గర్భిణీలకు అంగన్వాడీ కార్యకర్తల సేవలు అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఎంపీడీవోలు, ఐసిడిఎస్ సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఏపీఎం లు, డిప్యూటీ సీఈవో, డి ఆర్ డి ఏ పిడి, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బందికి సంబంధిత అంగన్వాడి సెంటర్లను అనుసంధానం చేసి అంగన్వాడి సెంటర్ల మనుగడకు ఎలాంటి అంతరాయం కలుగకుండా, అంగన్వాడి సేవలు యధాతధంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మెయిన్ అంగన్వాడీ సెంటర్లు 1620, మినీ అంగన్వాడీ సెంటర్లు 43 మొత్తం కలిపి 1663 అంగన్వాడీ సెంటర్లు పనిచేస్తున్నాయని... ఈ సెంటర్లద్వారా చంటి పిల్లలకు పంపిణీ చేసే పౌష్టికాహారము, పాలు, గుడ్లు, బాలామృతం, గర్భవతులకు మరియు బాలింతలకు పంపిణీచేసే బియ్యం, బ్యాల్లు, నూనె, వైయస్సార్ కిట్టు, పాలు మరియు గుడ్లు మొదలగు వాటిని లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అందుకు పక్కగా ప్రణాళిక తయారు చేసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో వున్నటువంటి అంగన్వాడీ సెంటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో లాగానే నడిచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గారు సంబంధిత అధికారులను ఆదేశించారు

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి 28 రోజుల హుండీల లెక్కింపు







శ్రీశైలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.6,14,22,180 /- నగదు రాబడిగా లభించింది ఇందులో ఆలయ హుండీల ద్వారా రూ.5,99,46,630/-లు మరియు అన్నప్రసాద వితరణ హుండీ 30 14,75,550/- 6,14,22,180/-0 కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో 15 నుండి12వరకు సమర్పించడం జరిగింది
అదేవిధంగా అన్నదానం హుండీ రాబడి ఈ సంవత్సరం ఏప్రిల్ 26వ తేదీ నుంచి సమర్పించడం అలాగే ఈ హుండీలో 403 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 10 కేజీల 160 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 1118- యుఎస్ఏ డాలర్లు 130 యూఏఈ దిర్హామ్స్, 100 యూకే ఫౌండ్స్40 - ఆస్ట్రేలియా డాలర్లు, 22 మలేషియా రింగిట్స్, 20 కెనడా డాలర్లు, 19 సింగపూర్ డాలర్లు, 10 ఈరోస్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది

# ఆటో ఢీకొనీ 18 నెలల బాలుడి మృతి

**- ఎన్టీఆర్ జిల్లా**

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో ఆదివారం తీవ్ర విషాదం నెలకొంది. ఇంటి బయట ఆడుకుంటున్న బాలుడిని మినరల్ వాటర్ సరఫరా చేసే ఆటో ఢీకొనగా బాలుడు మృతి చెందాడు.

మృతి చెందిన బాలుడు నందిగామకు ఆరో వార్డుకు చెందిన వలంటీర్ నేహా కుమారుడిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# విశాఖ ఇండస్ ఆస్పత్రిలో ప్రమాదం

విశాఖపట్టణం : విశాఖలోని ఇండస్ ఆసుపత్రిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం ధాటికి భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఒక్కసారి అలుముకున్న పొగ, మంటలతో ఆసుపత్రిలో ఉన్న రోగులు భయాందోళనలకు గురయ్యారు. అవకాశం ఉన్న వాళ్లు బయటకు పరుగులు తీశారు.

కదల్లేని వాళ్లు మాత్రం అక్కడే ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ఉండిపోయారు.ప్రమాదం జరిగిన వెంటనే అంబులెన్స్‌లు ఏర్పాటు చేసిన ఆసుపత్రి యాజమాన్యం రోగులను తరలించారు. సమీపంలోని వేర్వేరు ఆసుపత్రులకు రోగులను షిఫ్ట్ చేశారు.

ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. నాలుగు ఫైర్ ఇంజన్‌లు అగ్ని కీలలు ఆర్పే ప్రయత్నాల్లో ఉన్నాయి.ఆపరేషన్ థియేటర్‌లో జరిగిన ప్రమాదం కారణంగానే మంటలు ఎగసి పడ్డాయి. ఆ మంటలు ఒక్కసారిగా ఆసుపత్రి మొత్తం వ్యాపించాయి. క్షణాల్లోనే అగ్ని కీలలు అంటుకున్నాయి. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపు జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. రోగుల హాహాకారాలతో ఆసుపత్రి నిండిపోయింది. ఎవరు ఎటు పరుగెడుతున్నారో అర్థం కాలేదు.

# రిమ్స్‌లో ఆగంతకులు

అదిలాబాద్ : దిలాబాద్ రిమ్స్ మెడికల్ కళాశాల ఆవరణలో అర్థరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హల్చల్ చేశారు. క్యాంపస్ కి సంబంధం లేకుండా బయట వ్యక్తులు క్యాంపస్ లో చొరబడ్డారు. అలాగే విద్యార్థులపై దాడులకు ప్రయత్నించారు. దీంతో రిమ్స్ విద్యార్థులు, బయటి వ్యక్తుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.

రిమ్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను కారుతో ఢీకొట్టి పరారయ్యారు బయటి వ్యక్తులు.తమపై దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించిన వారిపై వైద్య విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసు అధికారులు ఎలాంటి అవాఛనీయమైన సంఘటనలు జరుగకుండా రిమ్స్ ఆవరణలో భద్రత పెంచారు. దాడి చేసి పారిపోతున్న బయటి వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేశారు. అర్థరాత్రి 12 గంటల సమయంలో ఇలాంటి ఘటనకు పాల్పడటానికి గల కారణాలను అడిగి తెలుసుకుంటున్నారు. అదుపులోకి తీసుకున్న ఆగంతకులను విచారిస్తున్నారు.

కారులో వచ్చిన వారిని అడ్డుకోవాలని చూసిన రిమ్స్ విద్యార్థులపై దూసుకెళ్లిన ఘటన సీసీటీవీలో రికార్డ్ అయింది. టీఎస్ 01 ఈఆర్ 0007 అనే రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ కలిగిన కారులో వచ్చినట్లు గుర్తించారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వొద్దు

## - పని చేయడానికి పైసలు అడిగితే నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేట : జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎవరైనా పనులు చేయడానికి డబ్బులు అడిగితే ఇవ్వరాదని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ప్రజలకు పని చేసేందుకే ప్రభుత్వ అధికారులు ఉన్నారని, కార్యాలయాల్లో ఎవరికి నయా పైసా కూడా ఇవ్వరాదని కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.. అవినీతికి తావు ఇవ్వొద్దని, ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలు పారదర్శకమైన సేవలను పొందాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నారాయణపేట లోని మున్సిపల్ కార్యాలయం, తహాసిల్దార్, రిజిస్ట్రార్ కార్యాలయాలలో పాటు లేఅవుట్ అప్రూవల్ కోసం వెళ్ళిన వారి నుంచి ఆయా కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులతో పాటు జిల్లా అధికారులు సైతం డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఒకవేళ ఆయా కార్యాలయాల్లో పనిచేసే వారు ప్రజల నుంచి డబ్బులు తీసుకున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులు, ఉద్యోగులతో తమ పనులు చేసుకోవాలన్నారు. పనులు చేసేందుకు ఎవరైనా అధికారులు, ఉద్యోగులు డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా కలెక్టరేట్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు

# అట్టహాసంగా నంద్యాల బిజెపి అసెంబ్లీ కార్యాలయం ప్రారంభం

- వైసిపి ప్రభుత్వం లో అభివృద్ధి శూన్యం.
- అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారు.
- నంద్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా “అభిరుచి మదు.”
- బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహం.
- బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి.

నంద్యాల డిసెంబర్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అభివృధి శూన్యమని ,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు.నంద్యాలలో గవర్నమెంట్ ఆసుపత్రి ఎదుట నంద్యాల అసెంబ్లీ స్థాయి భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం ను నంద్యాల అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అభిరుచి మదు,నంద్యాల జిల్లా ఇంఛార్జి రమేష్ నాయుడు,జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి రిబ్బన్ కట్ చేసి కార్యకర్తల చప్పట్ల మధ్య ఘనంగా ప్రారంభించారు.

అంతకుముందు నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షురాలు రాకతో ఊరేగింపు గా పార్టీ కార్యాలయం వరకు డప్పులు,తప్పెట్లు, పూల వర్షంలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అభివృధి శూన్యమని,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజలకు ఈతకాయలు ఇచ్చి తాటికాయలు లాగేసుకున్న చందంగా మారిందని అన్నారు.రాష్ట్రంలో రైతులు,యువత,మహిళలు,భిసి,ఎస్సీ , ఎస్టీ వర్గాలకు న్యాయం చేయలేని ప్రభుత్వం అని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని యువతకు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో 10 వేల మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు అని విమర్శించారు.

యువత ఇంజనీరింగ్,మెడిసిన్ చదివి ఉద్యోగాలు లేక ఇబ్బందులు ఎదురుకుంటున్నరని అన్నారు.పరిశ్రమలు తేసుకొనిరారు.ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళడం వల్ల ఉపాధి లేక వలసపోతున్నారు అన్నారు.జిల్లాల్లో ఆరు మండలాలు కరవు ప్రాంతాలుగా గుర్తించారని,మండలాల్లో వున్న ప్రజలు కుటుంబ పోషణకు పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు అని పేర్కొన్నారు.ప్రభుత్వానికి అవగాహన లేదన్నారు.చదువు లేకపోయినా డబ్బు వున్నవారికి ఎంపి,ఎమ్మెల్యే,మినిస్టర్,సలహాదారులు వైసిపి పార్టీ లో వున్నారని పేర్కొన్నారు.వరదల్లో ప్రజలు పండిన పంట నష్టపోతే వరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దూరం నుంచే చేతులు ఊపుతూ,ఆసుపత్రిలో బాధితులతో నగుతు,సిగ్గు పడుతూ పరామర్శించడం సిగ్గుచేటన్నారు.ఉల్లిగడ్డ కు వుర్లగడ్డ కు తేడా తెలియని ఏకైక ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రజలు చూశారని అన్నారు.నంద్యాలలో నేతలు 100 కోట్లు పెట్టి గెలిచి 200 కోట్లు తినడం తప్పా ప్రజల కు చేసింది ఏమిలేదన్నారు.ప్రజలకు మంచిచేయలని నేతలకు లేదన్నారు.ప్రజలు బిజెపితో అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నారని అన్నారు
.ఆంధ్రప్రదేశ్ లో బిజెపి బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలో బిజెపి లో యువరక్తం వురకలేస్తుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా బూత్ కమిటీలు,మోర్చా కమిటీలు వేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అన్ని నియోజకవర్గాల్లో అసెంబ్లీ బరిలో బిజెపి అభ్యర్థులు నిలబడతారు అన్నారు.37 మండలాల్లో 36 మండలాల్లో బూత్ , మొర్చా కమిటీలు పూర్తి అయ్యాయని అన్నారు.ఒకొక్క బూత్ కమిటీలో 11 మంది సభ్యులను ఏర్పాటుచేసి పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు.నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గం కార్యాలయం ఏర్పాటు చేశామని అన్నారు. నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ గా పార్టీ నియమించింది అన్నారు.వచ్చే ఎన్నికల్లో బిజెపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్ధి గా పోటీలో ఉన్నానని అన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బూత్ కమిటీలను బలోపేతం చేసేందుకు ప్రణాళిక రూపొందించామని అన్నారు.ప్రజల పక్షాన పోరాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటాలు,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకొని వెళతానని అన్నారు.ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కశె ట్టీ కృష్ణ మూర్తి,చంద్రశేఖర్, మేడా మురళీధర్,డాక్టర్ ఇంటి ఆదినారాయణ, తూము శివారెడ్డి,నిమ్మకాయల సుధాకర్, బ్రహ్మం,ముక్తియర్ బాషా,రాధాకృష్ణ,లక్ష్మి కాంతారెడ్డి,ఉపేంద్ర నాధ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీ లక్ష్మి,స్వాతి,చెన్నమ్మ, శిల్పా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో టెన్త్ పరీక్షలు

విజయవాడ : ఏపీలో పదోతరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూలు విడుదలైంది. గురువారం మధ్యాహ్నం విజయవాడలో ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పరీక్షల షెడ్యూలును విడుదల చేశారు. మార్చి నెలలోనే టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 18 నుంచి 31 వరకు పదోతరగతి పరీక్షలు, మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఫిబ్రవరి 5 నుంచి 25 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరగనున్నాయి. పదోతరగతి విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గం. వరకు పరీక్షల సమయంగా నిర్ణయించారు. పదోతరగతి విద్యార్థులకు 7 పేపర్లతోనే పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులందరూ పరీక్షల్లో పాసై 100 శాతం సక్సెస్ సాధించాలని ఆశిస్తున్నట్లు మంత్రి బొత్స అన్నారు.ఏపీలో ఏప్రిల్ నెలలో సాధారణ ఎన్నికలు ఉండనున్నాయి. టెన్త్, ఇంటర్ విద్యార్థులు కలిపి 16 లక్షల మంది పరీక్షలకు హాజరుకానున్నారు.

వీరిలో పదోతరగతి పరీక్షలకు 6 లక్షలు, ఇంటర్ పరీక్షలకు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. ఏప్రిల్‌లో ఎన్నికల కారణంగా విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఇంటర్‌తో పాటు పదోతరగతి పరీక్షలనూ మార్చిలోనే నిర్వహించనున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.

**పదోతరగతి పరీక్షల షెడ్యూలు..**

- మార్చి 18: ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1
- మార్చి 19: సెకండ్ లాంగ్వేజ్
- మార్చి 20: ఇంగ్లీష్
- మార్చి 22: తేదీ మ్యాథమెటిక్స్
- మార్చి 23: ఫిజికల్ సైన్స్,
- మార్చి 26: బయాలజీ
- మార్చి 27: సోషల్ స్టడీస్ పరీక్షలు
- మార్చి 28: మొదటి లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్సు)/ ఓఎస్ ఎస్ ఇ మెయిన్ లాంగ్వేహ్ పేపర్ -1 - మార్చి 30: ఓఎస్-ఎస్ ఇ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2 ( సంస్కృతం, అరబిక్,పర్షియన్), వొకేషనల్ కోర్సు పరీక్ష 'పది' వివరాల్లో తప్పులుంటే మార్చుకోవచ్చు..ఏపీలోని పదోతరగతి విద్యార్థులకు ప్రభుత్వం కీలక సూచన చేసింది. విద్యార్థుల పేర్లు, ఇతరత్రా వివరాల్లో ఏమైనా తప్పులుంటే సవరించుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపింది.

విద్యార్థులు డిసెంబరు 16 నుంచి 20 వరకు వివరాలు మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు.. ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి డిసెంబరు 7న ఒక ప్రకటలో తెలిపారు. బోర్డుకు సమర్పించిన విద్యార్థుల దరఖాస్తుల్లో వివరాలు తప్పుగా ఉంటే సరి చేయాలని సూచించారు. విద్యార్థి, తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, మాధ్యమం, ఫొటో, సంతకం, మొదటి, రెండో భాష సబ్జెక్టు వివరాలను పరిశీలించాలని ఆయన తెలిపారు.

# పభుత్వం వైఫల్యం వల్లే నష్టం

విజయవాడ : తుఫాను హెచ్చరికలు ఉన్నా ప్రభుత్వం వైఫల్యం కారణంగా రైతులు నష్టపోతున్నారని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నాలుగు నెలల తర్వాత ఆయన గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తుఫాను కారణంగా రాష్ట్రంలోని 15 జిల్లాల్లో సుమారు 22 లక్షల ఎకరాల్లో పంట నష్టపోయిందని, తుఫాను వస్తుందని తెలిపినా ప్రభుత్వం సక్రమంగా హెచ్చరించలేదని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టులను సక్రమంగా పర్యవేక్షించడం లేదన్నారు. అలాగే అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోతే అదే పరిస్థితి నెలకొంటుందని అన్నారు.రైతులు ఇంత నష్టపోతున్నా ప్రభుత్వ నష్టనివారణ చర్యలు చేపట్టలేకపోయిందని దుయ్యబట్టారు. పంట కాలువలను పదేళ్లుగా బాగు చేయించలేదని, పంట చేలల్లో నీరు దిగువకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీని కారణంగా చేలల్లోనే ధాన్యం మొలకలు వచ్చాయని, ఇది పూర్తిగా ముఖ్యమంత్రి వైఫలమేనని అన్నారు. అహంకారంగా వ్యవహరించి సీఎం రైతులను అప్పుల పాలు చేశాడని మండిపడ్డారు. రైతుల నష్టంపై కూడా తమ బృందం పర్యవేక్షిస్తోందని, ఈ రిపోర్టును కేంద్రానికి నివేదిస్తామన్నారు. తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. హెక్టారుకు రూ.35 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, నష్టపోయిన రైతులకు ఎంత ఇస్తారో మీకైనా తెలుసా..? చంద్రబాబు ప్రశ్నించారు. తుఫాను నష్టంపై ప్రభుత్వం వైట్ పేపర్ రిలీజ్ చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్వాహణకు ఒక్కపైసా కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రైతులకు సరైన నష్టపరిహారం వచ్చేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు.వైసీపీ ఇంచార్జీల మార్పుపై జగన్ లెక్కలు టారుమారయ్యాయని, తాడేపల్లి ప్యాలెస్ లో ఓటమి భయం పట్టుకుందని, అందుకే 11 మందిని ముందుగానే మార్చేశారన్నారు. ఎమ్మెల్యేలకు, మంత్రులకు బదిలీలు ఎందుకు ఉంటాయని, ఇక్కడి చెల్లని కాసు?అక్కడ చెల్లుతుందా.? అని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లుగా వైసీపీ ఎమ్మెల్యేలు ఆంబోతులుగా మారి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని మండిపడ్డారు. ప్రజలు తిరుగుబాటు చేసేసరికి బదిలీలు చేశారని, ఐదుగురు దళితులను బదిలీ చేశారని ఆరోపించారు. బీసీల మీద ప్రేమ ఉంటే పులివెందుల సీటు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్ గొప్పోడు కదా.. ఎక్కడైనా గెలుస్తాడు కదా? అంటూ ఎద్దేవా చేశారు.తమ పార్టీ అభ్యర్థుల విషయంలో తాను అందరి అభిప్రాయాలు తీసుకుని ఎంపిక చేస్తానని, అందరు సహకరించాలన్నారు. ప్రజాభిప్రాయం తీసుకుని అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. కుప్పంలో కూడా ప్రజాభిప్రాయం తీసుకుంటామని, వైసీపీ నుంచి ఎవరైనా మంచి వాళ్ళు వస్తామని అడిగితే పరిశీలిస్తామన్నారు. అభర్థుల ఎంపిక ఈసారి గతంలో మాదిరిగా ఉండదని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటానని అన్నారు.ఇక రాష్ట్రంలో ఉన్న దొంగ ఓట్లను తప్పకుండా తొలగించాలని డిమాండ్ చేశారు.

## పార్లమెంట్ చొరబాటుదారులకు వారం కస్టడీ

కస్టడీ విధించింది. పార్లమెంటులోకి చొరబడిన నలుగురిలో సాగర్ శర్మ, మనోరంజన్, నీలం దేవి, అమోల్ షిండే ఉన్నారు. ఈ నలుగురికీ కోర్టు వారం రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. దీంతో నేటి నుంచి పోలీసులు వీరిని విచారించబోతున్నారు. ఇదే ఘటనలో వీరికి సహకరించిన మరో ఇద్దరిలో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరొకరు ఇంకా పరారీలో ఉన్నారు. దీంతో వీరిని కూడా అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. గురువారం పోలీసులు అరెస్టు చేసిన నలుగురిలో లక్నోకు చెందిన సాగర్ శర్మ, మైసూర్‌కు చెందిన డి మనోరంజన్‌లు స్మోక్‌బాంబులను తీసుకెళ్లి పార్లమెంట్‌లో వదిలేశారు. దీంతో ఎంపీలు దట్టమైన పసుపు పొగతో కాసేపు భయాందోళనకు గురయ్యారు. ఎంపీలు, పార్లమెంట్‌ల వాచ్ అండ్ వార్డ్ సిబ్బంది ఈ ఇద్దరినీ వెంటనే పట్టుకున్నారు.సందర్శకుల పాస్‌లు దొరకని నీలం దేవి, అమోల్ షిండే స్మోక్‌బాంబులు పట్టుకుని పార్లమెంటు వెలుపల నినాదాలు చేశారు.ఈ నలుగురిపై కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం ఉపాతో పాటు ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. వీరికి ఆశ్రయం ఇచ్చిన విశాల్ శర్మ, అతని భార్యను గురుగ్రామ్ లో అరెస్టు చేశారు. కీలక సూత్రధారిగా భావిస్తున్న లలిత్ ఝా ఇంకా పరారీలో ఉన్నాడు. దీంతో అతని కోసం ఢిల్లీ పోలీసులు గాలింపు చేపట్టారు.

## ఢిల్లీకి చేరిన వైసీపీ, టీడీపీ పంచాయితీ

ఈ వ్యవహారం.. ఇప్పుడు ఢిల్లీ స్థాయికి చేరింది. పోటాపోటీగా అన్ని పార్టీల నేతలూ ఢిల్లీకి క్యూకట్టారు. గురువారం టీడీపీ, వైసీపీనేతలు ఎన్నికల సంఘాన్ని వేర్వేరుగా కలిశారు. ఏపీలో ఓట్ల పంచాయతీపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.తొలుత వైసీపీ బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో భేటీయైంది. ఎంపీ విజయసాయిరెడ్డి నేతృత్వంలో ఈసీని కలిసిన వైసీపీ నేతలు.. ఏపీలో టీడీపీ దొంగ ఓట్లను చేర్పిస్తోందంటూ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఒకే ఫోటోతో ఇంటి పేరు మార్చి దొంగ ఓట్లను చేర్పిస్తున్నారంటూ వైసీపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. సుమారు 40 లక్షల 76 వేల 580 దొంగ ఓట్లను ఓటర్ జాబితాలో చేర్పించారని వైసీపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ , కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సాలలో నివసిస్తున్న టీడీపీ సానుభూతిపరుల ఓట్లను ఈ రకంగా ఓటర్ లిస్టులోకి చేర్చుతున్నారని ఆరోపించారు.అలాగే వైసీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేందుకు ఫారం-7 దరఖాస్తులను బీఎల్‌వోలకు సమర్పిస్తున్నారని ఫిర్యాదు చేశారు. మరోవైపు.. ప్రజాప్రాతినిధ్య చట్టానికి వ్యతిరేకంగా టీడీపీ వ్యవహరిస్తోందని విజయసాయిరెడ్డి ఆరోపించారు. వెబ్‌సైట్ ద్వారా ఓటర్ల డేటాను సేకరిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల పేర్లను చిన్న చిన్న మార్పులతో తిరిగి చేర్పిస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని నాలుగు లక్షల ఓట్లు ఏపీలో కూడా నమోదయ్యాయని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు టీడీపీ నేతలు కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. ఫారమ్-7 ద్వారా ఓట్లు తొలగిస్తున్నారని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఓటర్ల తొలగింపుపై అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వివరించారు. లక్షల ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు మాత్రం లేవని ఈసీకి చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏపీలో వాలంటీర్లు రాజ్యాంగేతర శక్తులుగా మారారన్న టీడీపీ నేతలు ఓట్ల అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు రెండు పార్టీల నుంచి పోటాపోటీగా ఫిర్యాదులు రావటంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. డిసెంబర్ 22వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం బృందం ఏపీలో పర్యటించనుంది. ఈ విషయాన్ని టీడీపీ నేతలు వెల్లడించారు. రాష్ట్రంలో పర్యటించి పార్టీలు చేస్తున్న ఫిర్యాదులను కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలించనుంది.

## పెద్దపెద్ద డైలాగులు కొట్టావ్..డిపాజిట్లు రాలేదు

నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు పేదల ప్రాణాలంటే లెక్కే లేదని విమర్శించారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పానికి నీరు కూడా అందించలేదని, అలాంటి వ్యక్తికి ఉత్తరాంధ్ర మీద ప్రేమ ఉంటుందా అని ప్రశ్నించారు. తాను మంచి చేశానని చెప్పుకోవడానికి చంద్రబాబు ఒక్క స్కీమ్ అయినా తెచ్చారా.? అంటూ నిలదీశారు.

### బర్రెలక్క చెల్లి బెటర్

ఎన్నికలు వచ్చే సరికి ఎత్తులు, పొత్తులు, చిత్తుల మీదే చంద్రబాబు ఆధారపడతారు. తెలంగాణలో తన దత్తపుత్రుడిని బరిలో నిలిపారు. నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్, బాబు ఇంకో పార్టనర్. తెలంగాణ ప్రచారంలో ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపిస్తానని డైలాగులు కొడతారు. అక్కడ ఆంధ్రా ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడిన దత్తపుత్రుడికి కనీసం డిపాజిట్లు కూడా రాలేదు. కానీ, ఇండిపెంటెంట్ గా నిలబడిన బర్రెలక్క చెల్లెమ్మకు వచ్చిన ఓట్లు కూడా దత్తపుత్రుడికి రాలేదు. ఉత్తరాంధ్రకు చంద్రబాబు, పవన్ చేయని ద్రోహం లేదు.' అని జగన్ మండిపడ్డారు.

### చంద్రబాబు, పవన్ ఏడుపే ఏడుపు

విశాఖను పరిపాలన రాజధాని చేస్తామంటే ప్రతిపక్షాల నేతలు అడ్డుకుంటున్నారని సీఎం జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సీఎం విశాఖకు వచ్చి ఉంటానంటే చంద్రబాబు, ఆయన అనుంగు శిష్యులు ఏడుస్తున్నారు. నాన్ లోకల్స్ పక్క రాష్ట్రంలో ఉండి మన రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయిస్తారు. చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ జీవితంలో దీని వల్ల ప్రజలకు మంచి జరిగింది అని చెప్పుకోవడానికి ఏం లేదు. నేను ఇచ్చిన మాట కోసం ఎంతవరకైనా నిలబడతా.' అంటూ వ్యాఖ్యానించారు. దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ కు చంద్రబాబు ప్రయోజన వర్గం ఉంది తప్ప, ఆంధ్ర రాష్ట్రంపై ప్రేమే లేదని ప్రజలు ఇది గమనించాలని సూచించారు. ఉద్దానంలో ఇంత దారుణ పరిస్థితులున్నా, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఆస్పత్రి నిర్మించాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండి కూడా ఉత్తరాంధ్రకు చేయని ద్రోహం లేదని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, పోర్టు వస్తుందన్నా, మెడికల్ కాలేజీలు, రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నా చంద్రబాబు, పవన్ ఏడుస్తున్నారని దుయ్యబట్టారు. అందరితో కలిసి ఓ దొంగల ముఠాగా తయారై మన మీద పడి ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. 'అధికారం పోయినందుకు వీరి ఏడుపు, వారు ఏనాడూ ఇవ్వని విధంగా ఇంటింటికీ పెన్షన్ ఇస్తుంటే కూడా ఏడుపే, పింఛన్ పెంచినా ఏడుపే. సచివాలయ వ్యవస్థ తెచ్చి అందరికీ సేవలందిస్తున్నా ఏడుపే.' అంటూ జగన్ పేర్కొన్నారు.

## శంషాబాద్ భూములపై కీలక తీర్పు

కబ్జా చేసేందుకు గత కొన్ని రోజులుగా కొందరు ప్రయత్నించారు. సంబంధంలేని సర్వే నెంబర్లను చూపి హెచ్‌ఎండీఏ ఆధీనంలో ఉన్న భూములను ఆక్రమించేందుకు యత్నించారు.రాష్ట్ర ప్రభుత్వం, హెచ్‌ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్, హెచ్‌ఎండీఏ ఎస్టేట్, లీగల్, ఎన్ఫోర్స్ మెంట్ ఉన్నతాధికారులు భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి న్యాయపరమైన అంశాలను పరిగణలోకి తీసుకొని ఏడాది కాలంగా హైకోర్టులో తమ వాదనలు వినిపిస్తున్నారు. కాగా వాద ప్రతివాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం డివిజనల్ బెంచ్ నవంబర్ 18న తీర్పును రిజర్వ్ ఫర్ ఆర్డర్స్‌లో పెట్టింది. కాగా తుది తీర్పును గురువారం (14వ తేదీన) వెల్లడిస్తూ ఆక్రమణదారుల రిట్ పిటిషన్ డిస్మిస్ చేస్తున్నట్లు వెల్లడించింది.శంషాబాద్‌లోని 181 ఎకరాల భూములను 1990 సంవత్సరంలో ఆనాటి అవసరాల నిమిత్తం ట్రక్ టెర్మినల్ పార్క్ ఏర్పాటు కోసం ల్యాండ్ ఎక్విజేషన్ కింద హెచ్‌ఎండీఏ తీసుకుంది. దీంతో ఈ భూములపై హెచ్‌ఎండీఏకు సర్వహక్కులు సంక్రమించాయి. అయితే ఇక్కడి భూముల్లోని దాదాపు 20 ఎకరాల్లో హెచ్‌ఎండీఏ నర్సరీ పనిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హెచ్‌ఎండీఏకు సంబంధించిన 181 ఎకరాల్లో 2 ఎకరాల భూమిని ఆ పరిసరాల ప్రజల సౌకర్యార్థం వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌కు కేటాయించింది. ఇక రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ ఆఫీసు నిర్మాణం కోసం హెచ్‌ఎండీఏకు సంబంధించిన ఈ భూముల నుంచి మరో 30 గుంటల భూమిని కూడా కేటాయించింది.

## టీబీజేపీలో ముసలం

ఈటల అనుచరులు ఫైర్ అవుతున్నారు.

### శృతి మించుతున్న సోషల్ వార్

ఒకవైపు బండి, మరోవైపు ఈటల అనుచరుల మధ్య సోషల్ మీడియా వేదికగా వార్ జరుగుతోంది. ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలు, ప్రతి విమర్శలు శృతి మించుతుండడంతో ఈటల రాజేందర్ స్పందించారు. సోషల్ మీడియాలో తన పేరుతో తన అనుచరుల పేరుతో పెడుతున్న పోస్టులన్నీ ఫేక్ అని ప్రకటించారు. అయితే ఈ సోషల్ మీడియా వార్ బండి, ఈటలకు మాత్రమే పరిమితం కాలేదు. తెలంగాణ బీజేపీ ప్రెసిడెంట్ కిషన్‌రెడ్డిని సైతం వదలడం లేదు. పార్టీ ఓటమికి కారణం ఆయనేనని విమర్శిస్తూ పోస్టులు పెడుతున్నారు. దీనిని కంట్రోల్ చేయాల్సిన నేతలు మాత్రం మౌనం వహిస్తున్నారు.

### బండికి మళ్లీ బాధ్యతలు.?

బండి సంజయ్‌కు మళ్లీ తెలంగాణ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో దానిపై పార్టీ కార్యకర్తలు వెటకారంగా పోస్టులు పెడుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచి సీనియర్ నేతలంతా సైలెంట్ అయ్యారు. దీనికి కారణం తాము టిక్కెట్లు ఇప్పించుకున్న వారు ఓడిపోవడమే.

కిషన్‌రెడ్డి అంబర్‌పేట నియోజకవర్గంలో బీజేపీని గెలిపించలేకపోయారు. పార్లమెంట్ ఎన్నికలు ఎంతో దూరంలో లేవు. మరో మూడు నెలల్లోనే ఉన్నాయి. మరోవైపు బీజేపీలో ముసలం ముదురుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కొంత మంది సీనియర్లు ఆ పార్టీ వైపు చూసే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది.

## 151 మందిని మార్చినా గెలవలేరు

తిరుగుబాటు మొదలుకావడంతో సీఎం జగన్ మార్పులకు తెరతీశారని చంద్రబాబు సెటైర్ వేశారు

### పులివెందుల సీటున బీసీలకు ఇచ్చే దమ్ముందా.?

జనాల్లో తీవ్ర వ్యతిరేకత ఉండటంతోనే ఐదుగురు దళిత నేతలను బదిలీ చేశారని వ్యాఖ్యానించారు. బీసీలపై ప్రేమ ఉందని చెప్పుకునే వైసీపీ నాయకులు పులివెందుల సీటును వారికి ఇవ్వమని సీఎం జగన్‌ను అడిగే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. బలా బలాలను బట్టే పార్టీ అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, కుప్పంలోనూ ప్రజాభిప్రాయం సేకరిస్తామని చెప్పారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిని బట్టి నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### రైతులను నట్టేట ముంచిన జగన్ నిర్లక్ష్యం

మిచౌంగ్ తుఫాను వల్ల రైతులకు చాలా నష్టం సంభవించిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ 15 జిల్లాల్లో 25 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. తుపాను హెచ్చరికలు చేసినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. మిచౌంగ్ తుఫాను వల్ల రైతులకు చాలా నష్టం సంభవించిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..15 జిల్లాల్లో 25 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. తుపాను హెచ్చరికలు చేసినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుంటే పంట నష్టం, ప్రాణ నష్టం తగ్గించొచ్చన్నారు. పంట నష్టాన్ని నివారించే పరిస్థితులున్నా.. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

### పట్టి సీమ నీరు ముందే విడుదల చేసి ఉంటే పంట నష్టం తగ్గేది

పట్టిసీమ నీటిని విడుదల చేసి ఉంటే పంట ముందుగానే చేతికి వచ్చేదన్నారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో వచ్చే తుపానుల బారి నుంచి పంటలు కాపాడుకునేవాళ్లమన్నారు. తాను పట్టిసీమ కట్టానని జగన్ నీటిని విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ప్రభుత్వాన్ని తంతారని భయంతో విధిలేని పరిస్థితుల్లో పట్టిసీమ నుంచి నీటిని విడుదల చేశారని కానీ అప్పటికే ఆలస్యమైందన్నారు. పంటలు తుపాను బారిన పడ్డాయన్నారు. ప్రాజెక్టుల మెయిన్టెన్సును పట్టించుకోవడం లేదని అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకెళ్లిందని తెలిపారు. పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయన్నారు. గేట్ల రిపేర్లు చేయడం లేదని నిర్వాహణ కూడా అధ్వాన్నంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. రిపేర్లు చేయడానికి కాంట్రాక్టర్లు కూడా ముందుకు రాని పరిస్థితి నెలకొంది. పంట కాల్వల నిర్వహణ సరిగా చేయడం లేదన్నారు. సీఎం కానీ మంత్రులు కానీ కనీస చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. వ్యవస్థలు నాశనం చేశారని చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## ముగిసిన కేబినెట్ భేటీ

ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగంలో ఉండాల్సిన అంశాలపై కేబినెట్ భేటీలో కీలకంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి ప్రసంగం కావడంతో ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనే దానిపై సుమారు గంటన్నరపాటు చర్చ జరిగింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఎలాంటి పరిస్థితిలో ఉంది, రానున్న రోజుల్లో ఎలా ఉండబోతోందనే అంశాలపై గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండింటినీ ప్రభుత్వం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. మిగితా నాలుగు గ్యారంటీల అమలుపై మంత్రివర్గ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అనంతరం గవర్నర్ ప్రసంగాన్ని ఆమోదిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. ఇక, ప్రతిపక్షాలు కూడా గవర్నర్ ప్రసంగంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఇప్పటికే ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ నేతలు గవర్నర్ ప్రసంగంపై విమర్శలు గుప్పిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. గవర్నర్ ప్రసంగం పాత చింతకాయ పచ్చడిలా ఉండనుందని జోస్యం చెబుతున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిందని చెబుతారని అంటున్నారు. అయితే, గత ప్రభుత్వం చేసిన లెక్కలన్నీ ఆడిట్ రిపోర్టులోనే ఉన్నాయని.. ప్రస్తుత ప్రభుత్వం వాటిని పరిగణలోకి తీసుకోవచ్చంటున్నారు. మరోవైపు, ప్రతిపక్ష బీజేపీ సభ్యులు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 5 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ ఉచిత హామీలు ఎలా, ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్నారు. ఆరు గ్యారంటీలకు కావాల్సిన నిధులను ఎలా సమకూర్చుతారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని మరింత అప్పుల మయంగా మార్చొద్దని హెచ్చరిస్తున్నారు.

### ఎంసీఆర్హెచ్‌ఆర్డీలో సీఎం క్యాంపు కార్యాలయం

మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్హెచ్‌ఆర్డీ)లోని ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాభవన్ లోని ఆఫీస్ కార్యాలయాన్ని కూడా వినియోగించుకుంటామన్నారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలోని ఖాళీ స్థలంలో సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తామని, కొత్తగా ఎలాంటి భవనాలు నిర్మించమని స్పష్టం చేశారు. శాసనసభ భవనాలన్నింటినీ సమర్థంగా ఉపయోగించుకుంటామని పేర్కొన్నారు. 'బీఏసీ సమావేశం శుక్రవారం ఉంటుంది. శాసనసభ సమావేశాల ఎజెండాపై నిర్ణయం తీసుకుంటాం. పాత అసెంబ్లీ భవనంలోనే కౌన్సిల్ సమావేశాలు జరుగుతాయి. ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ భవనంలోనే శాసనసభ సమావేశాలు నిర్వహిస్తాం. పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ఉండబోతుంది.' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## మహిళలకు అలెర్ట్.. ఐడీ కార్డు మరిచిపోకండి

ఈ పథకం అమలవుతోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సాఫ్ట్‌వేర్‌ను సంస్థ అప్‌డేట్ చేసిందని తెలిపారు. ఆ సాఫ్ట్‌వేర్‌ను టిమ్ మెషిన్లలో ఇన్‌స్టాల్ చేయనున్నట్టు తెలిపారు. మెషిన్ల ద్వారా నేటి నుంచి జీరో టికెట్లను సంస్థ జారీ చేస్తుందన్నారు. అయితే నేటి నుంచి మహిళా ప్రయాణికులు తమ వెంట ఆధార్, ఓటరు, తదితర (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన) గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలని సూచించారు. స్థానికత ధృవీకరణ కోసం వాటిని కండక్టర్లకు చూపించి విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని తెలిపారు. ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన ఈ పథకాన్ని మహిళలు, బాలికలు, విద్యార్థినులు, థర్డ్ జెండర్లు ఉపయోగించుకోవాలని సజ్జనార్ సూచించారు.మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీఎస్‌ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు సజ్జనార్. ఉచిత ప్రయాణ సౌకర్యం సమర్థవంతంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరూ సంస్థకు సహకరించాలని కోరారు. అతి తక్కువ సమయంలోనే జీరో టికెట్ కోసం సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేసి అందుబాటులో తీసుకువచ్చిన టీఎస్‌ఆర్టీసీ అధికారులను ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు

## తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

కుమార్ ఝా

6. టీఎస్‌ఎస్పీడీసీఎల్ సీఎండీగా కర్నాటి వరుణ్ రెడ్డి
7. ఎంపిడీసీఎల్ సీఎండీగా క్రాంతి వరుణ్ రెడ్డి
8. టీఎస్‌ఎస్పీడీసీఎల్ సీఎండీగా ముషారఫ్ అలీ
9. ఆరోగ్య శాఖ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీగా శైలజా రామయ్యర్

## ప్రజాప్రశ్న కథనానికి స్పందన

### - విచారణ చేపట్టిన అధికారులు




ప్రజాప్రశ్న
14 Dec 2023 - Page 3
ప్రభుత్వం మారింది

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం మున్సిపాలిటి 13 వార్డులో జరుగుతున్న ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ప్రభుత్వ అధికారులు ఆరా తీశారు. మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రభుత్వ స్థలాల అన్యాక్రాంతంపై ప్రజాప్రశ్న పత్రికలో "ప్రభుత్వం మారింది ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది" అంటు వచ్చిన కథనంపై రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది విచారణ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ నిర్మాణాలు చేపట్టిన వారు అది ప్రభుత్వ భూమి కాదనడంతో వాటికి సంబందించిన హక్కు పత్రాలు తీసుకురావాలని అధికారులు 24 గంటలు సమయం ఇచ్చినట్టు సమాచారం.

## కాంగ్రెస్‌పై తాను చేసిన వ్యాఖ్యలను తప్పుగా ప్రజెంట్ చేశారు: కడియం



**హైదరాబాద్ :** కాంగ్రెస్‌పై తాను చేసిన వ్యాఖ్యలను తప్పుగా ప్రజెంట్ చేశారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు బొటాబొటీ మెజార్టీఉందని.. కాంగ్రెస్‌లో గ్రూప్స్ కామన్ అని అన్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితి కూడా వాళ్ళ హామీలకు సహకరించదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు.బలమైన ప్రతిపక్షం ఉందన్నారు. "మీరు బాగా పని చేయాల్సి ఉందని నేను చెప్పాను. మేము అన్న దాన్ని వక్రీకరించి కాంగ్రెస్ వాళ్ళే ఎక్కువ ప్రచారం చేసుకుంటున్నారు. వాళ్ళ మీద వాళ్ళకే నమ్మకంలేదు. భయపడుతున్నారు. అందుకే మేము ఒకటి మాట్లాడితే వాళ్ళు ఒకటి ప్రచారం చేసుకుంటున్నారు" అంటూ కడియం శ్రీహరి పేర్కొన్నారు.

## ఎంఎల్ఏగా పద్మరావు గౌడ్ ప్రమాణము

**సికింద్రాబాద్ :** ;సికింద్రాబాద్ ఎం ఎల్ ఏ తీగుల్ల పద్మరావు గౌడ్ గురువారం అసెంబ్లీ లో ఎం ఎల్ ఏ గా ప్రమాణం చేశారు. ఎం ఎల్ ఏ గా ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ఆయనతో ప్రమాణం చేయించారు. 2014 నుంచివరుసగా మూడో సారి ఎం ఎల్ ఏ గా ఎన్నికై సికింద్రాబాద్ లో హ్యాట్రిక్ సాధించిన పద్మారావు గౌడ్ తొలుత 2004 లో ఎం ఎల్ ఏ గా ఎన్నికయ్యారు. అప్పటి ఎన్నికల్లో ఆయనను 3067 ఓట్ల మెజారిటీలభించింది. తెలంగాణ కోసం రాజీనామా చేసిన అయన ఆ ఉప ఎన్నికల్లో విజయం సాధించలేదు.అనంతరం 2014, 2018, 2023ల్లో వరుసగా ఎం ఎల్ ఏ గా ఎన్నికయ్యారు. ప్రతి ఎన్నికల్లో ఆయనసాధించిన మెజారిటీ పెరుగుతూ తాజాగా 45,240 ఓట్ల ఆధిక్యతను సాధించి సికింద్రాబాద్ లో హ్యాట్రిక్ తో ఎం ఎల్ ఏ రికార్డు ను నెలకొల్పారు.ఈ సందర్భంగా అయన ను నియోజకవర్గం లో పలువురుఅభినందనలు తెలిపారు


## యానాదుల మార్పు కోసమే మహాకూటమి

యానాది, గిరిజన కులాల అభివృద్ధి సంక్షేమం మార్కోసమే గిరిజన సంఘాల మహాకూటమి రాష్ట్ర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని గిరిజన సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్లవెంకటపతి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక కోర మందిర ప్రాంగణంలో గురువారం యానాది సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాపాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇప్పటికీ యానాది గిరిజన కుటుంబాలు రోడ్డున పడేసిన ప్రభుత్వాలు తప్ప, వారిఅభ్యున్నతికి బాటలు వేసిన నాధుడే లేరని తమ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ క్రమంలో యానాది గిరిజన కుటుంబాలు అభివృద్ధి సంక్షేమం సాధించాలంటే యానాదులు అన్ని రంగాలలో రాణించాల్సినఅవసరం ఉందన్నారు. అన్ని రంగాలలో రాణించాలంటే విద్యతోపాటు రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలలో గిరిజన యానాదుల సంక్షేమాన్ని కాంక్షిస్తూముందుకు వచ్చిన వారికే యానాదుల మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు బిఎల్ శేఖర్, సొటూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


## ఏసీపీ కనుసైగలో అక్రమ నిర్మాణాలు

### - నోటీసులు ఇయ్యరు చర్యలు తీసుకోరు - మామూల్లే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది






**నేరేడ్మెట్ (ప్రశ్న న్యూస్)** మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలే డ్యూటీ అన్నట్టుగా ఏసిపి శ్రీనివాస్ యాదవ్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశాల్ మార్ట్ పక్కన అక్రమ నిర్మాణం జరుగుతున్న అధికారులు ఇప్పటివరకు నోటీసులు ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సెక్షన్ ఆఫీసర్, ఏసీపి అక్రమ నిర్మాణాలపై వసూల్ దందా స్టార్ట్ చేశారని అందుకోసమే చర్యలు తీసుకోవడం లేదని



స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదులు ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అంటే అసలు అధికారులు డ్యూటీ చేస్తున్నారా అవినీతి చేస్తున్నారా అర్థంకాని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని కూల్చివేయాలని లేని పక్షంలో జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు పేర్కొన్నారు.

# యానిమల్ సినిమాతో స్టార్ బన్‌గయా !


ఇప్పుడు సెలబ్రిటీ పేర్లలో ఎక్కువగా ఎవరని అంటే త్రిప్తి డిమ్రి అని అంటున్నారు. ఈమె పేరు కొన్ని రోజులవరకు అంతగా ఎవరికీ తెలియదు, కానీ 'యానిమల్' సినిమా విడుదలయ్యాక రాత్రికి రాత్రే స్టార్ అయ్యారు. ఇంతకీ ఈమె ఆ సినిమాలో కథానాయికగా నటించలేదు, రెండో సగంలో మాత్రమే చిన్న పాత్రలో కనపడుతుంది. మరి ఈమెకి ఎందుకు క్రేజ్ అంటే, ఆమె చేసిన సన్నివేశం అటువంటిది మరి.త్రిప్తి డిమ్రి 'యానిమల్' లో కథానాయకుడు రణబీర్ కపూర్ తో ఒక నగ్న సన్నివేశంలో నటించి సంచలనం సృష్టించింది. అంతకు ముందు ఆమె కొన్ని హిందీ సినిమాలు, అలాగే వెబ్ సిరీస్ చేసినా ఆమెకి ఇంతగా పేరు రాలేదు, కానీ ఈ 'యానిమల్' సినిమాలో చేసిన ఆ ఒక్క సన్నివేశానికి ఆమెకి విశేష గుర్తింపు వచ్చేసింది. దీంతో ఇప్పుడు అంతా ఆమె ఎవరు అంటూ వెతుకులాట ప్రారంభించారు.'యానిమల్' సినిమాలో కథానాయికగా రష్మిక మందన్న వేసింది, ఆమెని అందరూ 'నేషనల్ క్రష్' అంటారు. అయితే ఈ సినిమా విడుదలయ్యాక, రష్మిక తో పాటు ఈ త్రిప్తి డిమ్రిని కూడా అందరూ 'నేషనల్ క్రష్' అని అంటున్నారు. నేషనల్ క్రష్ చెల్లెలు అని, ఇలా ఏవేవో పేర్లు పెట్టి ఈమె ఎక్కడ ఏమి మాట్లాడినా అది ఇప్పుడు వైరల్ చేస్తున్నారు. త్రిప్తి డిమ్రికి ఈ సినిమా విడుదలయ్యాక వేలల్లో ఫాలోవర్స్ పెరిగారని తెలుస్తోంది. ఆమెకి ఇంతకు ముందు సాంఘీక మాధ్యమంలో తక్కువగా ఫాలోవర్స్ ఉంటే, ఈ సినిమా విడుదలయ్యాక ఒక్కసారిగా పెరిగిపోయారని తెలుస్తోంది. ఇన్స్టాగ్రామ్ లో ఈమెకి ఇప్పుడు 30 లక్షల 70 వేలుకి పైగా ఫాలోవర్లు వున్నారు.



# అడవిశేష్ ఫస్ట్‌లుక్ విడుదల



రీసెంట్‌గా శేష్ ఈఎక్స్ శృతి అంటూ అడివి శేష్ కలిసి నటిస్తున్నట్లుగా ఓ అప్‌డేట్ వైరల్ అయిన విషయం తెలిసిందే. వారిద్దరూ కలిసి నటిస్తోన్న ఈ మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామా నుంచి మేకర్స్ గురువారం సెన్సేషనల్ ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఈ సినిమా టైటిల్ అడివి శేష్ గ్రిప్పింగ్ క్యారెక్టర్ రివీల్ పోస్టర్‌తో డిసెంబర్ 18న విడుదల కానుంది. తాజాగా మేకర్స్ విడుదల చేసిన అడివి శేష్ ఇంటెన్స్ లుక్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫస్ట్ ఇమేజ్‌లో తీక్షణమైన చూపులతో, ముఖాన్ని బ్లాక్ స్కార్ఫ్‌తో కప్పుకొని కనిపించారు అడివి శేష్. అతని కుడి చెవిలో బంగారు చెవిపోగులు, అతని నుదిటిని కప్పి ఉన్న లాంగ్ లాక్స్ లుక్‌కు స్టైల్, స్వాగ్‌ని జోడించాయి. ఆసక్తికరంగా, ఈ చిత్రంలో హీరోయిన్ శృతి హాసన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అడివి శేష్ ఫస్ట్ లుక్ చిత్రాన్ని పోస్ట్ చేసి తనని పరిచయం చేస్తున్నాము - అతని రాక ఆమె జీవితంలో తుఫానును తెస్తుందా? టైటిల్, ఫస్ట్ లుక్ డిసెంబర్ 18న అని రాశారు. 'సినిమాలోని ప్రతి ఫ్రేమ్, డైలాగ్, సన్నివేశాన్ని హిందీతో పాటు తెలుగులో విడివిడిగా చిత్రీకరిస్తున్నాం. ప్రతి భాష సాంస్కృతిక ప్రత్యేకత బట్టి దీనిని విభిన్నంగా ట్రీట్ చేస్తున్నాం' అని మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కనున్న ఈ మెగా ప్రాజెక్ట్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, అమెరికాలో పుట్టి పెరిగిన షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. అడివి శేష్ 2022లో చేసిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్ 'మేజర్'.. బ్లాక్ బస్టర్ విజయంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు చేస్తున్న మెగా ప్రాజెక్ట్ అడివి శేష్‌కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి'తో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్‌లకు గతంలో డీవోపీగా పనిచేసిన షానీల్‌కు దర్శకుడిగా ఇది తొలి చిత్రం. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు అధికారికంగా ఎంపికైన 'లైలా' అనే ప్రశంసలు పొందిన షార్ట్ ఫిల్మ్‌కు ఆయన దర్శకత్వం వహించారు. సునీల్ నారంగ్ సహ-నిర్మాతగా వ్యవహరిస్తోన్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే మేకర్స్ వెల్లడికానున్నాయి.



## సలార్‌కు ముందే బఘీరా

# టీజర్ విడుదల

'కేజీఎఫ్', కాంతారా చిత్రాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ప్రస్తుతం సలార్ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాతో పాటు మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసింది. కన్నడ స్టార్ హీరో శ్రీమురళి హీరోగా హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తున్న తాజా చిత్రం 'బఘీరా'. ఈ సినిమాకు 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ కథ అందిస్తుండగా.. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ టీజర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను శ్రీమురళి పుట్టినరోజు కానుకగా డిసెంబర్ 17న ఉదయం 9.45 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.

న ఇక ఈ సినిమా శ్రీమురళికి గొప్ప పేరు తెచ్చిపెడుతుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది.




## పూజాను చంపేస్తామన్న వార్తలు పుకార్లే

పూజా హెగ్డేను చంపేస్తామంటూ వచ్చిన ఫోన్ కాల్ నిజం కాదని ఆమె టీమ్ క్లారిటీ ఇచ్చింది. తాజాగా పూజాకు బెదిరింపు కాల్స్ వచ్చాయంటూ బాలీవుడ్ మీడియా కోడై కూసింది. దీనికి కారణం దుబాయ్‌లోని ఓ కార్యక్రమానికి వెళ్లారని.. అక్కడ గొడవ జరగడంతో కొందరు వ్యక్తులు ఆమెను చంపేస్తామంటూ బెదిరించారని బాలీవుడ్ మీడియాలో ఓ వార్త వచ్చింది. దీంతో ఆమె ఫ్యాన్స్ కంగారుపడి సోషల్ మీడియాలో పోస్టలు పెట్టారు. తాజాగా దీనిపై పూజా టీమ్ క్లారిటీ ఇచ్చింది. అలాంటిదేమీ లేదని స్పష్టం చేసింది.

'అసలు నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి తప్పుడు వార్తలను ఎందుకు ప్రచారం చేస్తారో అర్థం కాదు. ఇందులో ఎలాంటి నిజం లేదు. దయచేసి ఇలాంటి అవాస్తవాలను నమ్మకండి' అని ఓ ప్రకటనలో పూజా హెగ్డే పీఆర్ టీమ్ తెలిపింది. దాంతో ఆమె. దీంతో పూజా అభిమానులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. పూజాహెగ్డే తాజాగా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సినిమాలో కనిపించారు. త్రివిక్రమ్-మహేశ్‌ల కాంబోలో వస్తోన్న 'గుంటూరు కారం'లో మొదట ఆమెనే హీరోయినగా ఎంపిక చేశారు. పలు కారణాల వల్ల ఆమె ఆ చిత్రం నుంచి వైదొలిగారు. ప్రస్తుతం షాహిద్ కపూర్ హీరోగా మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్న ఓ బాలీవుడ్ చిత్రంలో పూజా నటిస్తున్నారు.

## 19న హనుమాన్

# ట్రైలర్ విడుదల




టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం హనుమాన్. భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమాను రూపొందిస్తున్నట్టు తెలుస్తుండగా, ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్ హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. యూనివర్సల్ ప్రేక్షకులను సైతం ఆకట్టుకునే హై టెక్నికల్ వాల్యూస్‌తో కట్ చేసిన విజువల్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఈ సినిమా ట్రైలర్ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు తెగ వెయిటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సినిమా ట్రైలర్‌కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. హనుమాన్ ట్రైలర్ ను డిసెంబర్ 19న లాంఛ్ చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. అయితే ఈ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని ఏషియన్ మహేష్ బాబు మాల్‌లో(ఒఓః) నిర్వహించనున్నట్లు చిత్రయూనిట్ తాజాగా ప్రకటించింది. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# భోగ శ్రావణి దారెటు

# భవిష్యత్ అగమ్యగోచరం

- సిట్టింగ్ ఎమ్మెల్యేపై తీవ్రఆరోపణలను తిప్పికొట్టిన ఓటర్లు
- జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కుమార్
- బీఆర్ఎస్, కాంగ్రెస్ ధాటికి బీజేపీ భోగ శ్రావణి ఓటమి
- ఓడినా ఎమ్మెల్సీగా కొనసాగుతున్న జీవన్ రెడ్డి
- 28 వేల 105 ఓట్లతో పరాజయం పాలైన శ్రావణి
- మున్సిపల్ ఛైర్మన్ పదవి లేదు, ఎమ్మెల్యేగా గెలవలేదు

**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా కేంద్రంలో రాజకీయం రసవత్తరంగా మారింది. అధికార బీఆర్ఎస్ పార్టీని వదిలి బీజేపీలోకి వచ్చిన జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ భోగ శ్రావణి రాజకీయ భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారింది. బీజేపీలో ఎలాగైనా గెలవానుకున్న ఆమెకు ఆదిలోనే చుక్కెదురైంది.

## కౌన్సిలర్'గా అవకాశమిచ్చిన బీఆర్ఎస్..

ఎలాంటి రాజకీయ అనుభవం లేని భోగ శ్రావణికి సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో గులాబీ పార్టీ అధిష్టానం మున్సిపల్ కౌన్సిలర్ గా టిక్కెట్ ఇచ్చింది. ఎన్నికల్లో ప్రచారం సైతం చేసి ఆమెను గెలిపించింది. గెలిచాక జగిత్యాల మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని సైతం కట్టబెట్టింది. అయినా ఆమెకు ఏదో అసంతృప్తి. ఈ క్రమంలోనే అధికార పార్టీ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తో ఘర్షణ వైఖరి మొదలైంది. తాను మహిళను అని, మహిళలంతా తనకే ఓట్లు వేస్తారని భావించి ఎమ్మెల్యే సంజయ్ తో విభేదించి శ్రావణి ఎన్నికల్లో ముందుకు కదిలారు.

## 32 ఏళ్లకే ఎమ్మెల్యే అయిపోవాలని కలలు..

దీంతో తాను ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలవాలని భావించి మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ పదవికి రాజీనామా చేశారు. దీంతో ధర్మపురి అర్వింద్ సహకారంతో బీజేపీ పెద్దలను కలిసిన శ్రావణి, బీజేపీ జగిత్యాల అసెంబ్లీ టిక్కెట్ తెచ్చుకున్నారు. 32 ఏళ్ల వయసులోనే ఎమ్మెల్యే అయిపోవాలని కలలుగన్న శ్రావణి ఆశను జగిత్యాల ఓటర్లు తిరస్కరించారు.

## హేమా హేమీలను తట్టుకోలేని బీజేపీ అభ్యర్థిని..

బీజేపీ ఓటు బ్యాంక్ వల్ల ఆమెకు ఎట్టకేలకు డిపాజిట్ అయితే దక్కింది కానీ విజయం మాత్రం వరించలేదు. ఇదే సమయంలో నియోజకవర్గంలో కాకలు తీరిన హేమాహేమీలు ఉన్నారు. కాంగ్రెస్ నుంచి పెద్ద మనిషి డా.జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి సంజయ్ కుమార్ పోటీలో ఉన్నారు.

## జగిత్యాలలో గెలిచేది బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్..

ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలుపు మాత్రం ఈ ఇద్దరిలోనే ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఎందుకంటే గతంలో జగిత్యల నుంచి అనేక సార్లు జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ ప్రాతినిథ్యం వహించారు. ఈసారి జీవన్ రెడ్డి దాదాపుగా 54 వేల 421 ఓట్లు తెచ్చుకున్నారు.

గత లోక్ సభ ఎన్నికల్లో నిజామాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలిచిన ధర్మపురి అర్వింద్ ప్రభావంతో, జగిత్యాలలో బీజేపీకి ఉన్న కొద్దిపాటి ఓటు బ్యాంక్ కారణంగా భోగ శ్రావణి కనీసం మూడో స్థానంలో నిలవగలిగారు. లేదంటే బీఎస్పీ పార్టీ 1,242 (ఓట్లు) లాగే శ్రావణి డిపాజిట్ కూడా కోల్పోయే దుస్థితి వచ్చేదని ఓటర్లు అభిప్రాయపడుతున్నారు.

## బీఆర్ఎస్'ను వదిలి తప్పుచేశారా.?

గత అధికార పార్టీ బీఆర్ఎస్, సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నాయకత్వానికి ఎదురుతిరిగిన శ్రావణిని నియోజకవర్గ ప్రజలు ఆశించిన మేర ఆదరించలేదని తెలుస్తోంది. దొర అహంకారం అని సంజయ్ కులంపై తీవ్ర విమర్శలు చేసి, కన్నీళ్లు పెట్టి మరీ రాజీనామా చేసినా, జగిత్యాలలో ఆడబిడ్డను అని సెంటిమెంట్ ప్రచారం చేసినా విజయానికి దాదాపుగా 30 వేల ఓట్ల దూరంలోనే జగిత్యాల ఓటర్లు ఆమెను నిలిపేశారు.

దీంతో గులాబీ పార్టీని, ఆ పార్టీ కౌన్సిలర్, మున్సిపల్ ఛైర్మన్ పదవిని వదిలేసి తప్పుచేశారని నియోజకవర్గంలో జోరుగా చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీలో ఉంటేనే ఆమెకు మంచి భవిష్యత్ ఉంటుందని యువ ఓటర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## బీజేపీ నుంచి అధికార కాంగ్రెస్'లోకి శ్రావణి..

తాజా ఎన్నికల్లో మరో ఐదేళ్ల వరకు తెలంగాణలో బీజేపీ పార్టీ తుడిచిపెట్టుకుపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రానున్న సర్పంచ్ ఎన్నికలు మొదలుకుని లోక్ సభ ఎన్నికల వరకు అంతా ఆ పార్టీదే హవా ఉంటుంది. పైగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉన్న కాంగ్రెస్ క్యాడర్ ప్రస్తుతం నూతన జోష్ సంతరించుకుంది. ఈ క్రమంలో ఆ పార్టీని తట్టుకుని నిలవగలిగే సత్తా, శక్తి బీజేపీకి లేదని జగిత్యాల జిల్లాలో రాజకీయ చర్చలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లడమే శ్రావణికి ఉన్న ఏకైక మార్గంగా స్థానిక జనం అంటున్నారు. అధికార కాంగ్రెస్'లోకి వెళ్తే అవకాశవాద రాజకీయాలను ప్రోత్సహించమని ఇప్పటికే ఓటర్లు స్పష్టం చేశారు.

## 70 వేల ఓట్లతో ఎమ్మెల్యేగా సంజయ్..

ఈ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గంలో దాదాపుగా 40 శాతంతో 70 వేల 243 ఓట్లతో సంజయ్ కుమార్ గెలుపొందారు.

ఇక కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి 54 వేల 241 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు. ఇక మరో జాతీయ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పక్షాన భోగ శ్రావణి 42, 138 ఓట్లను సాధించగలిగింది. ఫలితంగా 23 శాతంతో 28 వేల ఓట్లతో ఓడిపోయారు. దీంతో శ్రావణి రాజకీయ భవిష్యత్ పై మరోసారి పునరాలోచనలో పడ్డారు. బీఆర్ఎస్ పార్టీని, మున్సిపల్ ఛైర్ పర్సన్ పదవిని వదిలుకుని తప్పు చేశారా అన్న అభిప్రాయాలు నియోజకవర్గంలో జోరుగా వ్యక్తమవుతున్నాయి.

# బిర్యానీలో బొద్దింకలు

## పత్తలేని ఫుడ్ ఇన్స్పెక్టర్లు

- డ్యూటీ మానివేసి మామూళ్లకె పరిమితమా.?
- హెూటల్లు, కర్రీ పాయింట్ లు, టిఫిన్ సెంటర్ లపై దాడులేవి.?
- శాంపిల్స్ తీసుకోవడం సెటిల్మెంట్లు చేసుకోవడమేనా.?
- శాంపుల్స్ రిపోర్ట్ ని బయటపెట్టని ఫుడ్ ఇన్స్పెక్టర్లు
- జర్నలిస్టుల కూడా రిపోర్టులు అందించని ఫుడ్ ఇన్స్పెక్టర్ల అవినీతి దందా
- ఫుడ్ ఇన్స్పెక్టర్ల అవినీతిపై ఏసీబీ దాడులు చేపించాలని ప్రజల డిమాండ్




**నాచారం (ప్రశ్న న్యూస్)** నగరంలోని హెూటలు, టిఫిన్ సెంటర్ లు, కర్రీ పాయింట్లలో నాసిరకం భోజనంతో పాటు పురుగులతో కూడిన ఆహార పదార్థాలు అమ్మడం పరిపాటిగా మారింది. జిహెచ్ఎంసి ఫుడ్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ అధికారులు నెలనెలా మామూళ్లకు పరిమితమై తనిఖీలు నిర్వహించకపోవడంతో పాటు కఠిన చర్యలు తీసుకోకపోవడం తో హెూటళ్ల నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తూతోమాత్రంగా చలాన్లు వేసి చేతులు దులుపుకుంటున్నారు అధికారులు. కాప్రా సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ లోని పక్వాన్ రెస్టారెంట్ లో బొద్దింకలతో కూడిన బిర్యానీ రావడంతో వినియోగదారుడు హెూటల్ యజమాని దృష్టికి తీసుకువెళ్తే నిర్లక్ష్యం సమాధానం చెప్పడంతో ఏమి చేయాలో తెలియక సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టారు. ఈ విషయమై జిహెచ్ఎంసి ఫుడ్ ఇన్స్పెక్టర్లకు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదని వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు డ్యూటీలు మానివేసి నెల నెల మామూళ్లకే పరిమితమై తనిఖీలు మర్చిపోయారని శాంపిల్స్ సేకరించి వాటి రిపోర్టులను కూడా బహిర్గతం చేయకుండా హెూటల్ యజమానులతో లోలోపల సెటిల్మెంట్లు చేసుకుని ప్రజలకు, జర్నలిస్టులకు కూడా ఇవ్వకుండా ఫుడ్ ఇన్స్పెక్టర్లు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఫుడ్ ఇన్స్పెక్టర్లు భారీగా అక్రమ సొమ్ము సంపాదించుకున్నారని వీళ్లకు ఆదాయానికి మించిన ఆస్తులు కోట్లలో ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. వీళ్లపై ఏసీబీ దాడులు చేపిస్తే ప్రజల ఆరోగ్యం బాగుపడుతుందని నగర ప్రజలు కోరుతున్నారు.



# గొల్ల ముత్యాలు బాయిలో

# అక్రమ నిర్మాణాల జోరు



- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని ఎసిపి గిరిరాజ్
- నోటీసులు కూడా ఇవ్వని సిబ్బంది లంచాలే ముఖ్యమా.?
- న్యాక్ ఇంజనీర్లు డ్యూటీ చేస్తున్నారా.? లంచాలు తీసుకొని సర్దుకుంటున్నారా.?
- న్యాక్ ఇంజనీర్లు కాలక్షేపానికి, అవినీతికి తప్ప డ్యూటీ చేయడం లేదన్న ఆరోపణలు
- న్యాక్ ఇంజనీర్లని పూర్తిగా తొలగించండి ఎలాంటి ఉపయోగం లేదు అవినీతి తప్ప







**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అంతులేకుండా పోతుంది. అధికారులు, సిబ్బంది లంచగొండితనం అంతా ఇంతా కాదు అన్నట్లుగా కాప్రా సర్కిల్ మారింది. అవినీతి అక్రమాల వ్యవహారం ఉన్నత అధికారులు సైతం అవినీతికి పాల్పడడంతో అక్రమ నిర్మాణాలపై పలు పత్రికలలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోలేని దుస్థితి నెలకొన్నది. అక్రమ షెడ్లు అక్రమ నిర్మాణాలు ఈ డివిజన్లో సదా మామూలే. సాక్షాత్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజా దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అంటే ఇక అవినీతి అక్రమాలు ఏ స్థాయికి చేరాయో ప్రజలే అర్థం చేసుకోవాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది, ఉన్నత అధికారులు అవినీతి అక్రమాలను భారీగా ప్రోత్సహించడం తో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగాయి. నాచారం డివిజన్ పరిధిలోని గొల్ల ముత్యాలు బావి వద్ద అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని గత రెండు నెలల కింద పత్రికలో కథనాలు వచ్చిన ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఈ అక్రమ నిర్మాణాల వెనుక ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు ఉండడంతో ఫిర్యాదులు కూడా పట్టించుకోలేదని కనీసం నోటీసులు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులే అవినీతి అక్రమాలకు పాల్పడితే ఇక ఎవరు చర్యలు తీసుకోవాలో అర్థం కాని పరిస్థితి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని అధికారుల, సిబ్బంది తమ జేబుల్లో నింపుకొంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని న్యాక్ ఇంజనీర్లు ఎలాంటి విధులు నిర్వహించడం లేదని అక్రమ నిర్మాణాలకు నోటీసులు కూడా ఇవ్వకుండా సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో న్యాక్ ఇంజనీర్ల అవసరం ఎలాంటిది లేదని వాళ్లు కాలక్షేపానికి తప్ప విధులు నిర్వహించడానికి ఉపయోగం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. న్యాక్ ఇంజనీర్లను పూర్తిగా తొలగించాలని వాళ్ల వల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఉపయోగం లేకపోగా జీతాల భారం అవుతుందని అవినీతి పెరిగిపోతుందన్న విమర్శలు ఉన్నాయి. న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్ లు పూర్తి సమయం డ్యూటీ లేక ఖాళీగా ఉంటూ మొబైల్ ఫోన్లో కాలక్షేపం చేస్తున్నారని కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా వీళ్లు ఇద్దరూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం జిహెచ్ఎంసి పరిధిలో సర్వసాధారణంగా మారింది. జిహెచ్ఎంసిల్లో పనిచేసే వీళ్లను పూర్తిస్థాయిలో రాష్ట్రంలో గ్రామాలకు పంపిస్తే జిహెచ్ఎంసి పరిధిలో అవినీతి అక్రమాలు కొంతమేర కట్టడి కావచ్చు అన్న సూచనలు ఉన్నాయి. ఇక అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే దిక్కుమొక్కు లేకుండా పోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టిఎస్ బిపాస్ చట్టం పూర్తిగా అవినీతిమయం కావడంతో అధికారులు చర్యలు తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పటికైన అవినీతి అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారో లేక లంచాలు తీసుకున్నాము కదా అని వదిలేస్తారో వేచి చూడాలి.


గోల గోల చేస్తున్న గొల్ల ముత్యాలు బావి
అక్రమ నిర్మాణాలు



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588